కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రభాతవార్త
ఆదివారం 14 సెప్టెంబర్ 2025

## అమ్మ పేరుతో ఒక మొక్క..

**కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి, ఇతరులు కూడా నాటేలా ప్రోత్సహించాలని బిజెపి నాయకులు బీరం సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు. అమ్మ పేరుతో ఒక మొక్క.. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన పిలుపుమేరకు బీరం విద్యాసంస్థల ప్రాంగణంలో విద్యార్థులతో కలిసి బీరం సుబ్బారెడ్డి మొక్కలు నాటారు.



## విరగబూసిన పారిజాతం

**నిమ్మనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

నిమ్మనపల్లె మండలం తవళం పంచాయితీ చౌకిళ్ళవారిపల్లెలో ఓ రైతు ఇంటి ఆవరణంలో ఎత్తైన పారిజాతం చెట్టు విరగబూసింది. దాదాపు 25అడుగుల ఎత్తు పెరిగి పారిజాతం చెట్టు వయస్సు దాదాపు 5ఏళ్ళు తెల్లవారిసరికి పూలు పూర్తిగా చెట్టునుంచి రాలిపోతాయి. చెట్టు చుట్టుపక్కల సువాసన కలిగి ఉంటుంది. పలువురు చెట్టుపూలను తీసుకెళ్లి దేవతలకు ఉంచుతారు. మహిళలు ఈ వృక్షానికి ప్రత్యేక పూజలు జరుపుకొంటారు. దాదాపు మూడునెలలు సీజన్‌లో పూలు పూస్తాయి.



## వంతెనపై మట్టి తొలగించండి

**సిద్ధవటం సెప్టెంబర్ 13 ప్రభాతవార్త**

సిద్ధవటం హైలెవెల్ వంతెన పై మట్టి తొలగించాలని వాహనాల రాకపోకలకు ప్రజలకు ఇబ్బందికరంగా మారింది హై లెవెల్ వంతెన పై ఆగస్టు 27న జరిగిన వినాయక చవితి వేడుకల్లో భాగంగా పలు గ్రామాల నుండి వచ్చిన వినాయక విగ్రహాల నిమజ్జనానికి వంతెన పై ఒకవైపున మట్టి పోసి గణనాథుడి నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు వినాయకుని ఉత్సవాలు అనంతరం మట్టి తొలగించక పోవడంతో వాహన రాకపోకలకు ప్రజలకు ఇబ్బందికరంగా మారింది వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వంతెనపై నీరు చేయడం వల్ల వంతెన దెబ్బతినే అవకాశము లేకపోలేదు హై లెవెల్ వంతెన పై ఉన్నమట్టి తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని వాహనదారులు గ్రామస్తులు కోరుతున్నారు మట్టి తొలగింపు పై సచివాలయ కార్యదర్శి దాసరి రత్నరాజు వివరణ కోరగా హైలెవెల్ వంతెన పై ఉన్న మట్టిని సోమవారం తొలగింపు చర్యలు చేపట్టి వాహనదారులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామన్నారు.



## అన్నమయ్య, కడప జిల్లాలకు యువ ఐపీఎస్‌లు

**రాజంపేట, సెప్టెంబర్13 ప్రభాతవార్త**

న్నమయ్య, కడప జిల్లాలకు రాష్ట్ర ప్రభుత్వం యువ ఐపీఎస్‌లను నియమించింది. రెండు జిల్లాలకు ఏఎస్పీలుగా పనిచేస్తున్న అధికారులని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అన్నమయ్య జిల్లా ఎస్పీగా పనిచేస్తున్న విద్యాసాగర్ నాయుడును కృష్ణాజిల్లాకు బదిలీ చేసింది. కడప ఎస్పీ అశోక్ కుమారుకు ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. అన్నమయ్య జిల్లా ఎస్పీగా పాడేరు ఏ ఎస్ పి ధీరజ్ ను నియమించారు. తండ్రి కూడా పోలీస్ శాఖలోనే పనిచేసే నేపథ్యమున్న ధీరజ్ ఐఏఎస్ వచ్చినా కాదని తండ్రి బాటనే ఎన్నుకున్నాడు. పోలీస్ శాఖలో ఎక్కువమందికి సేవ చేయవచ్చనే ఉద్దేశంతో ఐపీఎస్ నే ఎన్నుకున్నాడు. ఎలాంటి శిక్షణ లేకుండానే ఇంటి దగ్గరే ప్రిపేర్ అయి, అటు ఐఏఎస్ ఐపీఎస్ లకు ఎంపిక కావడం విశేషం. మరోవైపు కడప ఎస్పీగా నియమించిన నచికేత్ షెల్కే తల్లిదండ్రులు ఇద్దరు ఉపాధ్యాయులు కావడం విశేషం. ప్రస్తుతం గుంటూరు ఈస్ట్ సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్నారు. ఇకపోతే రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సీనియర్ ఐపిఎస్ అధికారులను కాదని యువ ఐపీఎస్ లను ఇక్కడ నియమించడం అటు పోలీస్ వర్గాల్లో, ఇటు రాజకీయ వర్గాలలో చర్చ నియాంశంగా మారింది.



ధీరజ్. కె అన్నమయ్య జిల్లా ఎస్పీ నచికేత్ కడప ఎస్ పి



బదిలీ పై వెళ్తున్న కలెక్టర్ ను సన్మానిస్తున్న ఆర్డీవో శ్రీనివాస్ పీలేరు తసీల్దార్

### ప్రభుత్వ ఉద్యోగులకు రావలసిన

## ఆర్థిక బకాయిలు విడుదల చేయాలి



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**పీలేరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :**

జిల్లా యుటిఎఫ్ కార్యదర్శుల సమావేశం పీలేరులో జిల్లా అధ్యక్షులు హరిబాబు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ విద్యారంగంలో అనేక సమస్యలు పేరుకుపోయాయని వాటిని వెంటనే పరిష్కరించాలని విద్యాశాఖ మాత్యులు శాఖకు సంబంధించిన అంశాల పైన శ్రద్ధ చూపడం లేదని తెలియజేశారు ఉపాధ్యాయుల పట్ల శ్రద్ధ చూపి వారి సమస్యలను పరిష్కరిచాల అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జాబీర్ భాషా మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థికబకాయలు పేరుకుపోయాయని ప్రభుత్వం ఏమాత్రం చిత్తశుద్ధి కలిగి వాటి పట్ల ప్రవర్తించడం లేదని అన్నారు. ఇప్పటికైనా ఉద్యోగులకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు ఉద్యోగులకు పిఆర్సి బకాయిలు నాలుగు డీఏలు అరియర్స్ చెల్లించాలని 2022 పెట్టినటువంటి సంపాదిత సెలవు వారి ఖాతాల్లో జమ చేయాలని కోరారు. జిల్లా గౌరవ అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ అనేక రకమైన సమస్యలు పేరుకుపోయాయని నాడు నేడు పనులు ఎక్కడివి అక్కడ ఆగిపోయాయని వాటిని పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలోయుటిఎఫ్ రణభేరి గోడ పత్రిక ఆవిష్కరించడం జరిగింది ఈనెల 15వ తేదీన ప్రారంభం కానున్న యుటిఫ్ఆర్థిక బకాయిల కోసం తలపెట్టిన పోరాట కార్యక్రమం రణభేరి బైక్ ర్యాలీలో ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. రాష్ట్ర కౌన్సిలర్ సదాశివరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధ నేతల ఉపయోగించు కోవడం ఎంతవరకు సమంజసమని, ఉపాధ్యాయులకు యాపుల నుంచి విముక్తి కలిగించాలని కోరారు. జిల్లా ట్రెజరర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ డీఎస్సీలో సెలెక్ట్ అయిన వారికి వెంటనే నియామకాలను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఆదినారాయణ సుధాకర్ నాయుడు అక్రమ భాష దావుద్దీన్ సురేందర్ రెడ్డి రమణమూర్తి శ్రీధర్ రెడ్డి మండల నాయకులు సుధాకర్ వేణుగోపాల్ విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ లో 1601 కేసులు పరిష్కారం

### 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్ .ప్రవీణ్ కుమార్



జాతీయ లోక్ అదాలతో కక్ష దారులకు పరిష్కార పత్రాన్ని అందజేస్తున్న న్యాయమూర్తి ప్రవీణ్ కుమార్

**రాజంపేట, సెప్టెంబర్13 ప్రభాతవార్త**

రాజంపేటలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 1601 కేసుల్లో పరిష్కరించినట్లు మూడవ జిల్లా అదనపు న్యాయమూర్తి ఎస్. ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండల న్యాయ సేవాధికర సంస్థ ఆధ్వర్యం లో 3 బెంచ్ లను ఏర్పాటు చేయటం జరిగిందని చెప్పారు. మొత్తం1601 కేసులను పరిష్కరించడం ద్వారా కలక్షీదారులకు 61,79,430 రూపాయలు చెల్లించే విధంగా అవార్డులను జారీ చెయ్యటం జరిగిందన్నారు.. జే ఎఫ్ సి ఎంకోర్టు లో 1590 క్రిమినల్ కేసులు, 2 సివిల్ కేసులు పరిష్కరించడం జరిగిందన్నారు. ప్రమాదాలకు సంబంధించిన కేసులను2వ అదనపు జిల్లా న్యాయమూర్తి కోర్టులో పరిష్కరించడమైందన్నారు. పి ఎల్ సి కేసు లను కూడా పరిష్కరించడం జరిగిందన్నారు. చాలాకాలం పెండింగ్ లో ఉన్న కుటుంబ సభ్యుల భూ సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో బార్ ప్రెసిడెంట్ పి.హనుమంత్ నాయుడు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ రామకృష్ణ, ఏజిపి మోనిక, న్యాయవాదులు శ్రీనివాసులు, వివిరమణ, మోలానా, భారత్ రెడ్డి, కాశి విశ్వనాథ్, తౌఫిక్, సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు మేలు జరిగేలా రాజంపేట

## మార్కెట్ యార్డును అభివృద్ధి చేస్తాం

### టీడీపీ ఇంచార్జి జగన్ మోహన్ రాజు



రాజంపేట మార్కెట్ యార్డును పరిశీలిస్తున్న జగన్మోహన్ రాజు

**రాజంపేట, సెప్టెంబర్13 ప్రభాతవార్త**

రాజంపేట వ్యవసాయ మార్కెట్ యార్డును రైతులకు మేలు జరిగేలా అభివృద్ధి చేస్తామని తెలుగుదేశం పార్టీ రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పేర్కొన్నారు. శనివారం ఆయన రాజంపేట వ్యవసాయ మార్కెట్ యార్డును పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. మార్కెట్ యార్డ్ లో పిచ్చి మొక్కలు చూసి అసంతృప్తి వ్యక్తం చేశారు .వెంటనే వాటిని తొలగించి పరిసరాలు పరిశుభ్రం చేయాలని మార్కెట్ కమిటీ సెక్రెటరీ ఆదేశించారు.రాజంపేట వ్యవసాయ మార్కెట్ ను అభివృద్ధి దిశగా నడిపించే బాధ్యత తీసుకోవాలని నూతనంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్గా ఎంపికైన గన్నే సుబ్బనరసయ్య నాయుడుకు సూచించారు. మార్కెట్ కమిటీ సమర్థవంతంగా పనిచేసేలా చూస్తామన్నారు. యార్డులో సమస్యలు పరిష్కరించి అవసరమైన సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, తెలుగయువత రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, ఒంటిమిట్ట జెడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి, సింగన పరుశురాం, తేజాల ఆనంద్, ఎస్ కే కరీం, తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యం

### - కడప టుటౌన్ సీఐ జి.సుబ్బారావు

**కడప క్రైం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**

డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కడప టుటౌన్ సీఐ జి.సుబ్బారావు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు కడప టుటౌన్ పీఎస్ పరిధిలోని బిస్మిల్లా నగర్‌లో శనివారం సాయంత్రం పోలీసు కళా జాగృతి బృందం ఇన్‌ఛార్జి జి.నరసరామ్ మరియు వారి బృందం ఆధ్వర్యంలో ఓ యువతా.. మేలుకో నాటక ప్రదర్శన నిర్వహించారు. మత్తు పదార్థాల వాడకం వల్ల ప్రజలకు వచ్చే ఆరోగ్య సమస్యలు, అనర్థాలు, సమాజంలోని రుగ్మతలు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కడప టుటౌన్ సీఐ సుబ్బారావు మాట్లాడుతూ నేటి సమాజంలో యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునచ్చారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చి ఉన్నత శిఖరాలకు ఎదగాలని హితవు పలికారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు 1972 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా తెలియజేయాలన్నారు. నార్కోటిక్ ఏఎస్ఐ మల్లయ్య, హెడ్ కానిస్టేబుల్ ఆయూబ్‌ఖాన్ మాట్లాడుతూ యువతా మేలుకో మత్తు నుంచి తేరుకో, డ్రగ్స్ వద్దు - జీవితం ముద్దు, మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం-భవిష్యత్తును కాపాడుకుందాం అని నినాదాలు చేశారు. కళాజాగృతి బృందం ప్రదర్శన స్థానికులను విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమంలో కడప టుటౌన్ ఎస్సై సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## 32 కోట్లుతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభం.

### బద్వేల్ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి.



**కాశీనాయన సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:**

కాశినాయన మండలంలోని ఇటుకలపాడు , సావిశెట్టిపల్లె , కొండరాజు పల్లె ,వరికుంట్ల గ్రామాల చెరువులకు బ్రహ్మ సాగర్ ఎడమ కాలువ నుండి లిఫ్ట్ ద్వారా చెరువులకు నీరు నింపేందుకు 32 కోట్లు రూపాయలతో పనులు ప్రారంభించిన బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి మరియు బద్వేల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న, బద్వేల్ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నరిశెట్టి సుప్రజ కాంట్రాక్టర్ పద్మనాభ రెడ్డి లు కలసి సావిశెట్టిపల్లె దగ్గర శంకుస్థాపన చేసి పనిని ప్రారంభించారు అనంతరం బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కాశినాయన మండలంలో తెలుగు గంగ కాలువకు ఎగువన ఉండే గ్రామాల ప్రజలకు ఐదువేల ఎకరాలకు నీరు అందించడమే లక్ష్యమని అంతేకాకుండా రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా ఉండాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం రైతుల అదృష్టమని కాశినాయన మండలంలో ఎమ్మెల్సీ సొంత మండలం అయినప్పటికీ ఆయన చేసింది ఏమీ లేదు అని ప్రజలను మభ్యపెట్టడం తప్పితే ఆయన ఏమి చేయలేదన్నారు ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు రైతులందరూ కాంట్రాక్టర్ కు సహకరించి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా దగ్గర ఉండి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలని తెలుగు గంగ డి ఈ శ్రీకాంత్ రెడ్డి మరియు ఏఈ రమణారెడ్డిలకు సూచించారు రితీష్ రెడ్డిని విలేకరులు కత్తెరగండ్ల శివాలయం గురించి మీరేమంటారు అంటే నాకు డాక్యుమెంట్ ఇవ్వండి నేను ప్రెస్ మీట్ పెడతాను అని రితీష్ రెడ్డి చెప్పారు అంతేకాకుండా ఓబులాపురం నుండి వరికుంట్ల వరకు రోడ్డు చాలా అద్వానమైన పరిస్థితిలో ఉన్నది కంపచెట్లు తొలగించాలని అడగక వెంటనే తొలగిస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ జోగ్గారిపల్లె తిరుమలరెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ రవిశంకర్, కాశినాయన మండలం ఎస్సై యోగేంద్ర, పోరుమామిళ్ల బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నాగేంద్ర, కాశినాయన మండలం క్లస్టర్ ఇంచార్జ్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, సొసైటీ ఛైర్మన్ బంగారు గురువిరెడ్డి, సర్పంచ్ ఖాజావలి, మాజీ మార్కెట్ ఛైర్మన్ చెన్న రాయుడు, పోరుమామిళ్ల టిడిపి నాయకులు చిన్న వెంకటసుబ్బయ్య, కృష్ణారెడ్డి, ఎంపిటిసి రమణ, ఇటుకులపాడు డీలర్ నాగేష్ , సుబ్బారెడ్డి, ఉప్పులూరు పోలిరెడ్డి , పంగా రవీంద్రారెడ్డి, కోడిగుడ్లపాడు శ్రీనివాసులు రెడ్డి, దున్నెపు కృష్ణారెడ్డి , విజయ్ రెడ్డి , వడ్డమాను విజయ కుమార్ రెడ్డి, రోహిత్ రెడ్డి పోలీస్ కానిస్టేబుల్ వెంకట సుబ్బయ్య ,సుబ్బరాయుడు మరియు టిడిపి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఊరేగింపుగా గ్రామదేవతల ఆభరణాలు పట్టు వస్త్రాలు

### పోలేరమ్మకు చీరే సారే అందించిన కొంగనపల్లి కుటుంబ సభ్యులు

**పులివెందుల,సెప్టెంబరు 13,ప్రభాత వార్త:**

పులివెందులలో నేడు నిర్వహించబోకు పోలేరమ్మ తల్లి త్రిశూల ప్రతిష్టాపన కార్యక్రమం సందర్భంగా గ్రామదేవతలకు ఆభరణాలు పట్టు వస్త్రాలు చీరే సారే లను మేల వాయిద్యాల మధ్య కొంగనపల్లె కుటుంబ సభ్యులు మురళి, కొండలరావు, శ్రీనివాసులు కుటుంబ సభ్యుల హిందూ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో ఊరేగింపుగా అమ్మవారికి చీర సారేను కొంగన పల్లి నారాయణ లక్ష్మీ నారాయణమ్మ కుమారులు కోడళ్లు కొంగనపల్లి శ్రీనివాసులు, కృష్ణవేణి,కొంగన పల్లి రవి కుమార్, అరుణ, కొంగనపల్లి కొండల రావు , రాజేశ్వరి, కొంగన పల్లి మురళి కుమార్ ,సుభద్ర లు వారి కుటుంబ సభ్యులు విద్య,దివ్య ,సాయి కిరణ్, వెంకటసాయి కిషోర్,సుస్మిత,చేతన్ ,ఋషి,రమ్య,యశ్వంత్ తదితర కుటుంబ సభ్యులు సాంప్రదాయ పద్ధతిలో అమ్మవారికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమం లో భాగంగా ముందుగా అంకాలమ్మ దేవస్థానం వద్దకు అంకాలమ్మ తల్లికి అనంతరం బంగారం గళ్ళ వద్ద ఉన్న పెద్దమ్మ తల్లికి నడీది గంగమ్మ , పోలేరమ్మ తల్లికి రోటరీపురం లోని అనంతపుర గంగమ్మ లకు చీరే సారే అందించి కాయ కర్పూరాలు సమర్పించి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందులలో 5000 సంవత్సరాల క్రితం కొలువైన గ్రామదేవత పోలేరమ్మ అన్నారు. ఎప్పుడు ఏ కార్యక్రమం జరిగినా అమ్మవారికి చీర సారే మా ఇంటి నుండి రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ జేఏసీ నాయకులు శశి భూషణ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసులు, అంగడి నాగేంద్ర, భాను ప్రకాష్, కడియాల లక్ష్మీనారాయణ, ప్రసాదు, రాజశేఖర్, సోమేశ్వర్ రెడ్డి, కొల్లాయప్ప, శివారెడ్డి, రవిశంకర్ పాల్గొన్నారు.



అమ్మ వారికి చీరే సారే ఆభరణాలు తీసుకెళ్తున్న కొంగనపల్లి కుటుంబ సభ్యులు

## జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు

**కడప క్రైం, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**

కర్నూలు రేంజ్ డీఐజీ డా.కోయ ప్రవీణ్ ఆదేశాలు, జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ ఉత్తర్వుల మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పీఎస్‌ల పరిధిలో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని లేనిపక్షంలో తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేయాలని పోలీసులు కోరారు.

## ఏపీఐఐసీ డైరెక్టర్గా కొండ భాస్కర్ రెడ్డి

**రాయచోటి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ ఫ్రాక్ స్ట్రక్చర్ కార్పొరేషన్ ( ఏపీఐఐసీ ) డైరెక్టర్ గా రాయచోటి నియోజకవర్గం నుంచి కొండ భాస్కర్ రెడ్డి నియమితులయ్యారు మేరకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసిన జాబితాలో ఆయనకు స్థానం లభించింది ఈ సందర్భంగా కొండ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కూటమి విజయానికి అహర్నిశల కృషి చేశాను అన్నారు తన సేవలు గుర్తించిన న్యాయకత్వం ఏపీఐఐసీ డైరెక్టర్గా నియమించడం ఆనందంగా ఉందన్నారు గతంలో కాటిమయ్యకుంట సర్పంచ్ గా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఎంతో కాలం నుంచి ముఖ్య అనుచరుడిగా కొనసాగుతూ వచ్చామన్నారు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడునీ అక్రమ అరెస్టు చేసిన సమయంలో కూడా ఆయన విడుదల కోసం రాష్ట్ర రవాణా శాఖ మంత్రితో కలిసి ఎన్నో నిరసన కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు అంతే కాకుండా నారా లోకేష్ యువగళ్ళం పాదయాత్ర చేసిన సమయంలో ఆయనతోపాటు ఆయన వెంట నడిచామన్నారు తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికే తగిన గుర్తింపు ఉంటుందన్నారు తనమీద నమ్మకంతో తనకు ఇచ్చిన ఈ పదవికి న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు తనకి ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

## బస్ షెల్టర్ పనులు ప్రారంభం

**దువ్వూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులో శనివారం బస్ షెల్టర్ పనులను ప్రారంభించారు. గత ఎన్నో ఏళ్లుగా దువ్వూరులో బస్టాండ్ నిర్మించాలని దువ్వూరు ప్రజలు కోరుతున్నారు. అయితే సరైన స్థలం లేకపోవడంతో ప్రస్తుతానికి బస్ షెల్టర్ నిర్మించుకోవాలని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశించడంతో శనివారం పనులను ప్రారంభించారు. దీనికి సంబంధించిన కాంక్రీట్ పనులను మొదలుపెట్టారు. తర్వాత శాశ్వతంగా బస్టాండ్ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బస్ షెల్టర్ పనులను గ్రామ సర్పంచ్ చెంద్రాయుడు, దువ్వూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ రాంబాబు పర్యవేక్షించారు. వారం రోజుల్లోగా పనులు పూర్తి చేసేందుకు ఏర్పాటు చేస్తున్నారు.



# భవన నిర్మాణాలు పూర్తయ్యాకే తరగతులు ప్రారంభం

ప్రజలను తప్పుదోవ పట్టించే ధోరణిలో వైసిపి... శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



అసంపూర్తిగా ఉన్న భవనాల నిర్మాణాలను చూపిస్తున్న ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



మాట్లాడుతున్న శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

**పులివెందుల, సెప్టెంబరు 13, ప్రభాత వార్త :**

మెడికల్ కాలేజీ భవనాలు పూర్తి అయిన తర్వాతనే తరగతులు ప్రారంభిస్తారని కానీ పులివెందులలో కట్టిన మెడికల్ కాలేజీలు కేవలం ఆసుపత్రి మాత్రమే నిర్మాణాలు పూర్తి అయింది అని ప్రజలను తప్పుదోవ పట్టించడానికి వైసిపి అసత్య ఆరోపణలు చేస్తుందని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ మెడికల్ కాలేజీని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీని గత ప్రభుత్వం రూ.540 కోట్లతో నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.ఇప్పటి వరకు ఆసుపత్రి భవనాలు మాత్రమే పూర్తిస్థాయిలో నిర్మాణాలు పూర్తి అయ్యాయి అని కళాశాల నిర్మాణాలు విద్యార్థుల వసతి భవనాలు , బోధనా సిబ్బందికి సంబంధించి న భవనాలు ఇంకా పూర్తి కాలేదు అన్నారు. అలాగే భవనాల కొరత ఉందని అన్నారు. మెడికల్ బోర్డు అధికారులు స్వయంగా మెడికల్ కళాశాలను పరిశీ లించి కళాశాల నిర్వహణకి సదుపాయం లేదు అని షీట్లు మంజూరు చేయలేదు అన్నారు.కాని ఈ సమస్యలు పెట్టుకుని వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు గత ప్రభుత్వంలో రూ.400 కోట్లు పనులు జరిగాయని, మిగిలిన రూ.140 కోట్లు పనులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.40 కోట్లు పెండింగ్ లో ఉన్న బిల్లులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజ్ పైన ఎటువంటి నిర్లక్ష్యం వహించలేదన్నారు. పిపిపి విధానం ద్వారా పేద విద్యార్థులకు ఎటువంటి అన్యాయం జరగదని, కాలేజీలో 50 శాతం సీట్లు మెరిట్ ద్వారా తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆసుపత్రిలో వైద్యం ఉచితంగానే చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు వైసీపీ నాయకులు మానుకోవాలన్నారు.

# మార్కెట్ చైర్మన్ ఎస్.ఎం.డి. షఫీ నాయక్ ను సన్మానించిన మైనార్టీ నాయకులు



మార్కెట్ చేర్మెన్ షఫీ నాయక్ ను సన్మానిస్తున్న కూటమి నాయకులు



షఫీ నాయక్ ను సన్మానిస్తున్న మైనారిటీ నాయకులు

**లక్కిరెడ్డిపల్లి : సెప్టెంబర్ 13 ప్రభాత వార్త**

లక్కిరెడ్డిపల్లి మార్కెట్ చేర్మెన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ ఎస్.ఎం.డి.షఫీ నాయక్‌ను లక్కిరెడ్డిపల్లె కూటమి నాయకులు, మైనారిటీ నాయకులు మార్కెట్ చేర్మెన్ షఫీ నాయక్ ను దుషాలుతో , ఘజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి చేర్మెన్ మైనారిటీ నాయకులకు ఇవ్వడం ఇదే ప్రథమమని మైనారిటీ నాయకులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం మైనారిటీలకు, వెనుక బడిన కులాలకు నామినేటెడ్ పదవులలో పెద్దపీట వేసిందని కూటమి నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చేర్మెన్ కొండూరు వెంకట్రామ రాజు, మాజీ ఎంపీటీసీ రాజేంద్ర రెడ్డి, గోవిందు వెంకటేష్, కావలి ఆంజనేయులు, పక్కీరయ్య, రవి ఆచారి, మల్లికార్జున నాయుడు, యలమంద రవి, గంగాధర్, అహ్మద్, చంద్ర, మైనారిటీ నాయకులు మస్తాన్, పీర్, ఇమ్రాన్, ఖాదర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# పోలేరమ్మ త్రిశూల ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**పులివెందుల, సెప్టెంబరు 13, ప్రభాత వార్త:**

పులివెందులలో 500 సంవత్సరాల కొలువైన గ్రామదేవత పోలేరమ్మ త్రిశూల ప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశి భూషణ్ రెడ్డి మరియు హిందూ ఐక్యవేదిక నాయకులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మరియు హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ 14వ తేదీ ఆదివారం జరిగే పోలేరమ్మ త్రిశూల ప్రతిష్ట కార్యక్రమాన్ని హిందువులంతా పెద్ద ఎత్తున పాల్గొని త్రిశూల ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు ఈ కార్యక్రమానికి పులివెందుల ప్రాంతం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాలు కడప జిల్లా వ్యాప్తంగా హిందువులంతా పాల్గొననున్నారని తెలిపారు త్రిశూల ప్రతిష్ట కార్యక్రమం ఉదయం ఎనిమిది గంటలకు అంకాలమ్మ దేవస్థానం దగ్గర బోనాలు ఎత్తుకొని పోలేరమ్మ గుడి దగ్గర సమర్పించడం జరుగుతుందని మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం ఉంటుందని శాకాహారులకు వాసవి కళ్యాణ మండపంలో మాంసాహారులకు మిస్సమ్మ బంగ్లా దగ్గర అన్నదాన కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతిష్ట కార్యక్రమానికి వచ్చే భక్తులందరికీ ఏటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు ప్రసాద్, పోలేరమ్మ త్రిశూల ప్రతిష్ట కమిటీ నాయకులు వెంకట సుబ్బయ్య, దాసరి ప్రవీణ్, దాసరి కార్తీక్, అంగడి నాగేంద్ర,వాసుదేవరెడ్డి,జై హిందుస్థాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వంగల గోవర్ధన్ రెడ్డి, హిందూ ఐక్యవేదిక కన్వీనర్ కోప్పల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్రీయ స్వయంసేవక్ ఖండ ప్రముఖ పోచంరెడ్డి సర్వేశ్వర్ రెడ్డి బిజెపి నాయకులు లక్ష్మయ్య, రాజశేఖర్,నవీన్ హిందూ ఐక్యవేదిక నాయకులు చదలవాడ శ్రీనివాసులు గజ్జల గంగిరెడ్డి వీరబోయిన ప్రసాద్ హిందూ నాయకులు పాల్గొన్నారు.



త్రిశూల ప్రతిష్ఠ జరుగు తున్న పోలేరమ్మ గుడి

# బరువు పెరిగినా, తగ్గినా.. జాగ్రత్త

కొంతమంది ఉన్నట్లుండి బరువు పెరిగిపోతుంటారు. ఇలా ఎందుకు జరుగుతోందా అని ఆందోళన పడుతూ, బరువు తగ్గడానికి రకరకాలుగా ప్రయత్నాలు కూడా చేస్తుంటారు. అయితే బరువు పెరగడమే కాదు. ఉన్నట్లుండి బరువు తీగ్గినా కూడా ఇబ్బందే. ప్రత్యేకించి ఎలాంటి ప్రయత్నం చేయకుండా ఇలా ఉన్నట్లుండి బరువు పెరిగిన తగ్గినా వెంటనే అలర్ట్ కావాలంటున్నారు నిపుణులు కొన్ని రకాల ఆరోగ్య సమస్యలే ఇందుకు కారణం కావచ్చని వారు సూచిస్తున్నారు. ఈ క్రమంలో సడన్‌గా బరువు పెరగడానికి తగ్గడానికి దారితేసే కొన్ని కారణాలేంటో తెలుసుకుందాం..

**ఎందుకు పెరుగుతామంటే.. .....**

★ శరీరంలో హార్మోన్ల స్థాయుల్లో మార్పుల కారణంగా జీవక్రియల పనితీరు నెమ్మదిస్తుంది. ఇది ఒక్కసారిగా బరువు పెరిగేఉకు దోహద చేస్తుంది. అలాగే ఈ హార్మోన్ల అసమతుల్యత పిసిఓఎస్‌కూ దారితీస్తుంది. ఫలితంగా బరువు పెరిగే అవకాశం ఉందంటున్నారు నిపుణులు.

★ ఒత్తిడి, ఆందోళన, యాంగ్జైటీ.. వంటి మానసిక సమస్యల బారిన పడినప్పుడు శరీరంలో కార్టిసాల్ అనే ఒత్తిడి హార్మోన్ ఎక్కువగా ఉత్పత్తవుతుంది. ఒక్కోసారి దీనిల్ల కూడా పొట్టభాగలో బరువు పెరుగుతుందంటున్నారు నిపుణులు.

★ డీహైడ్రేషన్ సమస్య తలెత్తినప్పుడు అలసట ఆవహిస్తుంది. దానినన గ్రహించకలేక మన శరీరం ఆకలి అని పొరబడుతుందట! ఫలితం ఏది పడితే అది తినడం వల్ల కూడా ఎక్కువగా బరువు పెరిగిపోతా మంటున్నారు నిపుణులు. కాబట్టి శరీరంలో తగినంత నీటి శాతం ఉండేలా జాగ్రత్తపడడం మంచిదంటున్నారు.

★ ఒత్తిడి తగ్గించే మందులు, గర్భ నిరోధక మాత్రలు.. వంటి ముందులు కూడా కొంతమందిలో శరీర బరువు పెరగడానికి దోహదం చేస్తాయట.

★ నెలసరి వల్ల కూడా కొంతమంది బరువు పెరుగుతారంటున్నారు నిపుణులు. ఇందుకు రుతుక్రమం సమయంలో శరీరం నీరు నలుపుకోవడం ఓ కారణమైతే, ఈస్ట్రోజెన్ ప్రొజెస్టరాన్.. వంటి హార్మోన్ల స్థాయుల్లో మార్పులు మరో కారణమంటున్నారు.

**ఎందుకు తగ్గచ్చు..** 1. థైరాయిడ్ గ్రంథి చురుగ్గా ఉండే మొత్తంలో థైరాయిడ్ హార్మోన్లను విడుదల చేసే దశను హైపర్ థైరాయిడిజంగా పేర్కొంటారు. ఈ క్రమంలో శరీరంలోని క్యాలరీలు ఎక్కువగా కరిగిపోతాయి. ఫలితంగా బరువు కూడా అధికంగానే

తగ్గే అవకాశం ఉంటుంది.

2. డిప్రెషన్ మెదడులోని కొన్ని భాగాలపై ప్రతికూల ప్రభావం చూపి ఆకలిని తగ్గిస్తుంది. ఇది బరువు తగ్గడానికి దోహదం చేస్తుందంటు న్నారు. నిపుణులు. అయితే ఈ సమస్య అందరిలో ఒకేలా ప్రభావం చూపచ్చు.. చూపకపోవ చ్చంటు న్నారు.

★ రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ అనేది ఒక ఆటో ఇమ్యూన్ సమస్య అంటే. మన రోగనిరోధక వ్యవస్థ మన శరీర అవయవాల పైనే దాడి చేయడమన్నమాట ఈ క్రమంలో ఆకలి మందటించడం పొట్టలో వాపు.. వంటి దుష్ప్రభావాల వల్ల శరీరాలనికి తగిన



పోషకాలు అందవు. ఇది కూడా తగ్గేందుకు దారి తీస్తుందట,

★ మధుమేహం ఉన్న వారిలో తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి కాక. శరీరం శక్తి కోసం కొవ్వులు, కండరాల మీద ఆధారపడుతుంది. ఫలితంగా బరువు తగ్గే అవకాశం ఉంటుందట. వివిధ రకాల అనారోగ్య సమస్యలతో పాటు హార్మోన్లలో, మన జీవనశైలిలో మార్పుల కారణంగా శరీర బరువులో హెచ్చుతగ్గులనేవి సహజం అంటున్నారు నిపుణులు. అయతే మీ అలవాట్లలో మార్పు లేకపోయనా, ఆరోగ్యకరమైన లైఫ్‌స్టైల్ అనుసరిస్తోన్న, వెంటవెంటనే బరువులో హెచ్చుతగ్గులు గమనిస్తే మాత్రం ఓసారి డాక్టర్‌ను సంప్రదించి తగిన చికిత్స, సలహాలు తీసుకోవడం మంచిదంటున్నారు. అఆగే శరీరాకృతి తో లేకుండా మనల్ని మన స్వీకరిం చడం, అగీకరిం చడం అనిననంటి కన్నా ముఖ్యం!

# విటమిన్ లోపం కోసం..

**గుదిబండలా మారిన సిలబస్, ఇండోర్ గేమ్స్ వంటివి పిల్లలను ఎండకు దూరం చేస్తున్నాయి దీనివల్ల కలుగుతున్న విటమిన్** లోపాన్ని సప్లిమెంట్ల ద్వారా సరిచేయడం మంచిది కాదంటోంది లండన్‌లోని క్వీన్‌మేరీ యూనివర్సిటీ చేసిన ఓ అధ్యయనం. ఆ వివరాలేంటంటే..

విటమిన్ డి లోపంతో బాధపడే 13 ఏళ్లలోపు పాఠశాల విద్యార్థులను ఈ అధ్యయనం కోసం ఎంచుకున్నారు. మూడేల్లపాటు ఆ పిల్లలకు వారానికొకసారి ఈ సప్లిమెంట్ అందించి పరిశీలించగా దానివల్ల ప్రయోజనం ఏమీ కనిపించలేదట. అలాగే ఎముకలూ బలహీనంగానే ఉండటం గుర్తించారు. అధ్యయనం ద్వారా సహజసిద్ధంగా అందే డి విటమిన్ మాత్రమే కాల్షియం పోషణకు ఉనయోగపడుతుందని, అలాకాకుండా దాన్ని సప్లిమెంట్లు అందిస్తే అనుకున్న ప్రయోజనం దక్కదని తేలింది. రోజూ ఉదయపుటెండలో వ్యాయామ లేదా పరుగు, జింపింగ్, క్రికెట్, బ్యాడ్మింటన్ వంటి క్రీడలు ఆడించాలి. అలాగే సైకిల్ తొక్కడంవల్ల కూడా 'డి ' విటమిన్ వారికి సహజసిద్ధంగా అందుతుంది. రోజూ ఉదయం అరగటం సేపు పిల్లలను ఆరుబట ఉండేలా చేస్తే ఎముకలు బలోపేతమవుతాయి. కండరాలు శక్తిమంతంగా మారతాయి.

**ఆహారంలో మారునపలిలా...** రోజూ ఆహారంలో డి విటమిన్ పుష్కలంగా ఉండే ఫ్యాటీఫిష్, లివర్ ఆయిల్,గుడ్లు, పాల ఉత్పత్తులు, పుట్టగొడుగులు, ఆకుకూర, తాజా కూరగాయలు, పండ్లు వంటివి ఉండేలా చూడాలి. దీంతోపాటు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవరచాలి. రాత్రి నిర్ణీత సమయానికి నిద్ర, ఉదయం లేవడం, అలాగే శరీరానికి కావాల్సినంత నీటిని తీసుకోవడం నేర్పాలి. ఎముకల బలాన్ని హరించే చక్కెర ఎక్కువగా ఉండే శీతల ప్రానీయాలు, మైదాతో చేసే స్నాక్స్ వల్ల కలిగే అనారోగ్యాలు గురించి అవగాహన పెంచితే చాలు. పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారు.



ప్రభుత్వ మెడికల్ కళాశాలలు

# ప్రైవేటు పరం చేయడం అభివృద్ధా?

సిపిఐ రాష్ట నేత ఈశ్వరయ్య

**రాజంపేట, సెప్టెంబర్13 ప్రభాతవార్త**



మాడుతున్న సిపిఐ సీనియర్ నేత ఈశ్వరయ్య

ప్రభుత్వ రంగంలో గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు తీసుకొని వస్తే ప్రస్తుత కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ వైపు తీసుకుని వెళ్లడం ,ఉన్న కళాశాలలో మేము నడపలేమని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు ఉత్తరాలు రాయడం చాలా దారుణమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య అన్నారు. శనివారం రాజంపేట ఏఐటియుసి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైద్య విద్య చదవాలంటే ఒక వైపు కోట్ల రూపాయలకు అమ్మకానికి గురవుతా ఉంటే రాష్ట్రానికి వచ్చినటువంటి సువర్ణ అవకాశాన్ని వదులుకొని ప్రైవేట్ పరం చేస్తూ వైద్య విద్యను వ్యాపారంగా మార్చుకోవడానికి ప్రైవేటు వ్యక్తులకు అప్పచెప్పడం చూస్తే గతంలో నుండి కూడా చంద్రబాబు అంటే ప్రైవేటీకరణ ప్రైవేటీకరణ అంటే చంద్రబాబు అనే నానుడిని చంద్రబాబు నాయుడు సార్థకత చేసుకుంటున్నారని పేర్కొన్నారు. మెడికల్ కళాశాలాలు ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం ద్వారా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని కులాలలోని పేదలకు 2000 సీట్లు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదాని లాంటి వారికి మెడికల్ కళాశాలలు చెప్పడం సరికాదని పేదవర్గాలకు ప్రభుత్వ వైద్య విద్యను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. చంద్రబాబు అధికారంలో రాకముందు చాలా గట్టిగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు విద్యుత్ చార్జీలు పెంచారని మా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలే పెంచమని చిలకల పలుకుల పలికారనీ ఆయనతో పాటు ఆయన కుమారుడు మరో ముందడుగు వేసి యువగలం పాదయాత్రలో మీటర్లకు స్మార్ట్ మీటర్లు బిగిస్తే పగలగొట్టండని ప్రకటించారని కానీ నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వ ఆలోచనలే విధానాలే కొనసాగిస్తున్నారని అన్నారు.విపరీతంగా విద్యుత్ చార్జీలు పెంచాలని స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని అన్నారు. ప్రజల పైన బారాలు వేసి ప్రభుత్వ పెద్దలు మాత్రం 12 శాతం లంచాలు తీసుకున్నారని అన్నారు. మరోవైపు మాది రైతు ప్రభుత్వం అంటారు కానీ రైతులకు మాత్రం యూరియా అందించడంలో అలసత్వం వహిస్తే వారికి యూరియా ఇవ్వండి అని అడిగితే ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే పద్ధతిలో కొంతమంది పోలీసు అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. గత జగన్మోహన్ రెడ్డి పాలన కంటే ప్రస్తుత మీ ప్రభుత్వం మీ పాలన నీ పాలకవర్గం ఏ విధంగా మంచిదో చెప్పమని అడుగుతున్నామని అన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయి నాలుగు సంవత్సరాలు కావస్తున్నది మీ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నది కానీ దీనిపైన ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా కాలయాపన ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. అలాగే గాలేరు నగరి సుజల స్రవంతి కి మూడున్నర దశాబ్దమైన ఇప్పటికీ ఇప్పటికీ వాటికి నిధులు కేటాయించకుండా ఎందుకు అలసత్వం వహిస్తున్నారని ప్రశ్నించారు. దాంతోపాటు జిల్లాలో ఉన్నటువంటి అనేక చిన్న పెద్ద ప్రాజెక్టుల మరమతులకు గాని వాటి కుడి ఎడమ కాలువలో నిర్మించడంలో గాని ఎందుకు నిధులు కేటాయించడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్, పట్టణ కార్యదర్శి ఈ సికిందర్, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావు, రమణ పాల్గొన్నారు.

# కళా ఉత్సవ్ పోటీలలో రాణించిన ఈశ్వరి.

**చిట్వేలి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**



జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీలలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తృతీయ బహుమతి పొందినట్లు భాద్య హెచ్ఎం దుర్గరాజు తెలిపారు. శనివారం తాను మాట్లాడుతూ వివిధ అంశాలకు సంబంధించిన ఈ కళా ఉత్సవ్ 2025 పోటీలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని టి ఈశ్వరి క్లాసికల్ డాన్స్ నందు తృతీయ స్థానం సాధించిందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి నుంచి మెమెంటో,ప్రశంసా పత్రాన్ని విద్యార్థిని అందుకున్నట్లు తెలిపారు. ప్రాచీన కలలు అంతరించిపోతున్న ఈ రోజుల్లో తమ పాఠశాలలోని ఆంగ్ల భాష మరియు తెలుగు భాష బోధకులు శ్రీకాంతి, విజయలక్ష్మి ్మలు విద్యార్థినికి ఈ క్లాసికల్ నృత్యం నేర్పించారన్నారు. పాఠశాల అధ్యాపక సిబ్బంది విద్యా కమిటీ చైర్మన్ మరియు సభ్యులు విద్యార్థిని ఈశ్వరిని అభినందించారు.

# ఉధృతంగా ప్రవహిస్తున్న కుందూ నది

**రాజుపాళెం, సెప్టెంబర్13, ప్రభాతవార్త:**



కుందూ నది ఎగువ పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు కుందూనది పోటెత్తి ప్రవహిస్తోంది. మండల పరిధిలోని కుందూ నది పరివాహక గ్రామాలలోని లోతట్టు ప్రాంతాల పంట పొలాలు మునుకకు గురయ్యాయి. సాగైనా వరి ఇతర పంటల్లో వరద నీరు వచ్చి చేరింది. దద్దనాల గ్రామ సమీపంలో వరద జలాలు ఎక్కువ కావడంతో కుందూనది పొంగి ప్రవహించింది. వరి, కంది పంటల్లో వరద నీరు చేరడంతో రైతులు ఆ నీటిని మళ్లించే పనిలో పడ్డారు. శనివారం ఉదయం జిల్లా సరిహద్దులోని రాజోలి ఆనకట్ట నుండి 30,200 క్యూసెక్కుల ప్రవాహం ఉండగా సాయంత్రం 28,950 ప్రవాహం కొనసాగుతోంది. పుణ్యక్షేత్రమైన వెల్లాల సమీపంలోని కుందూనది వరదనీరు పాత వంతెనపై ప్రవహిస్తున్న వరద ఉధృతిని ప్రొద్దుటూరు రూరల్ సీఐ నాగభూషణం, ఎస్ఐ వెంకటరమణ పరిశీలించారు. నదిలో ప్రవాహం ఎక్కువగా ఉన్నందువల్ల అటువైపు ఎవరు వెళ్లకుండా సమీప గ్రామాల ప్రజలకు జాగ్రత్తలు తెలపాలని సిఐ పోలీస్ సిబ్బందికి సూచించారు. పాత వంతెన ఇరు వైపులా ఎవరిని వెళ్లకుండా చూడాలన్నారు. వాహనాల రాకపోకలను పాత బ్రిడ్జి పైన నిలిపి చేశారు.

# రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

**కలికిరి, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:**



కలికిరి మండలంలో శనివారం రాష్ట్ర జంగం సంక్షేమ సంఘం మరియు అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వాసనూరి చంద్రశేఖర్, కలికిరి మార్కెట్ యార్డు ఛైర్మన్ మాలతి, పత్తేగడ పంచాయతీ సర్పంచ్ రెడ్డమ్మ, ఎల్లయ్య ఆధ్వర్యంలో కలికిరి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగులకు, పండ్లు, బ్రెడ్లు, మందులు పంపిణీ చేశారు. అనంతరం పీలేరు మార్గంలోని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కలికిరి మార్కెట్ యార్డు ఛైర్మన్ మాలతి ఆధ్వర్యంలో జరిగాయి. ధరణి హోటల్ సమీపంలో రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం కార్యదర్శి పులి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్రికుంటపల్లె పంచాయతీ సర్పంచ్ ఎ.రెడ్డి రామ్, కలికిరి మేజర్ పంచాయతీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రెడ్డివారి యోగేష్‌కుమార్‌రెడ్డి, సర్పంచులు సైపుల్లా, శశికళ, నాయకులు కొటల చల్లయ్య, జనార్ధన్‌గౌడ్, వెంకట రమణారెడ్డి, సీనియర్ నాయకులు మల్‌రెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి, ఆనందరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు శ్రీనివాసులు, మహేష్, నాగరాజు, కలికిరి మార్కెట్ యార్డు డైరెక్టర్లు, శ్రీనివాసవర్మ, రాంబాబు, నాయకులు సిద్దప్ప ఆచారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు అమ్మితే చర్యలు తీసుకుంటాం

**దువ్వూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:**

మండలంలో ఎరువుల దుకాణాదారులు తమ రసాయనిక ఎరువుల ధరలను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని లేకపోతే పోలీస్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వినోద్ కుమార్ అన్నారు. స్థానిక రసాయనిక ఎరువుల డీలర్లకు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణము నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దువ్వూరు మండలంలో యూరియాకు ఎక్కువగా డిమాండ్ ఉందని దానివల్ల సమస్యలు వస్తున్నాయన్నారు. దీంతో పోలీస్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. అందువల్ల డీలర్లు అందరూ యూరియాను ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విక్రయించాలని, రైతులకు ఎటువంటి తేడా లేకుండా అందరికి అందజేయవలసిన బాధ్యత డీలర్ ల పై ఉందని అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఏపీ ఐఐసీ డైరెక్టర్‌గా వర్దిరెడ్డి ప్రసాద్‌రెడ్డి

**బద్వేలు అర్బన్,సెప్టెంబరు 13 ,ప్రభాతవార్త :**



ఏపీ ఐఐసీ డైరెక్టర్‌గా వర్దిరెడ్డి ప్రసాద్‌రెడ్డి ఎన్నికయ్యారు. బద్వేలు పట్టణంలోని సీనియర్ కాంట్రాక్టర్, టీడీపీ నాయకులు వర్దిరెడ్డి ప్రసాద్ రెడ్డి అనేక సంవత్సరాలుగా బద్వేలు ప్రాంతంలో టీడీపీ పార్టీలో కొనసాగుతూ అనేక సేవలందించారు. ఆయన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఈ గుర్తింపు నిచ్చింది. ఈ మేరకు తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టీడీపీ యువనేత రితేష్‌రెడ్డిలకు ప్రసాద్‌రెడ్డి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు వరం



ఓబులవారిపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఎంతో శుభ పరిణామం అని సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక భరోసా గొప్ప వరం లాంటిదని. రైల్వే కోడూరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్పు కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జి. ఒక్క రూపానంద రెడ్డి సతీమణి. ముక్క వరలక్ష్మి లు అన్నారు మండలంలో ఇంటింటా పర్యటించి దాదాపు 13 మందికి 5,80,000 పైనే చెక్కులను అందజేశారు మొదటిసారిగా ఓబులవారిపల్లి గ్రామానికి చెందిన నూక వినీతకు 69 0 86 రూపాయలు అప్రపాలికి 52 800 రూపాయలు శివ శంకరాపురం గ్రామానికి చెందిన కటికను తులసి అమ్మకు 52 800 రూపాయలు చొప్పున మొత్తం 13 మందికి చెక్కులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అభివృద్ధి చెందిందని ఇంటింటా సంక్షేమ పథకాలు అమ్మబడి రైతు భరోసా రోడ్డు సౌకర్యం విద్య వైద్యానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేసి సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకు వెళ్తున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో వాసుదేవ రెడ్డి ప్రసాద్ రెడ్డి పనింద్ర నాగేంద్ర నరసింహారెడ్డి వెంకటేష్ ఆచారి మునురెడ్డి బండి రమణ రాజా, కోటి నాయుడు పాల్గొన్నారు.

## జడ్పిటిసిని పరామర్శించిన కుడా చైర్మన్

ఓబులవారిపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



ఓబులవారిపల్లి మండల జడ్పిటిసి లక్ష్మీనరసేను శనివారం ఆయన నివాసంలో కూడా చైర్మన్ టిడిపి ఇన్చార్జి ముక్క రూపనంద రెడ్డిని వాసంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని పరామర్శించారు ఇటీవల కాలంలో అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన ఆయనను వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 15 పడవద్దు అండగా ఉంటామన్నారు అన్ని విధాల సహాయ సహకార అందిస్తామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తమ్మిద తిరుపాలు దళిత నాయకులు జయరామయ్య కూటమి. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ ఉద్యోగుల సమాఖ్య అభినందన సభ



బద్వేలుఅర్బన్ ,సెప్టెంబర్ 13 , ప్రభాత వార్త:

పట్టణంలోని "పెన్షనర్ అసోసియేషన్ భవన్" లో శనివారం జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలైన సగిలి బాలయ్య, కొడవటి కంటి సుదర్శన్ మరియు జిల్లా ఉత్తమ అధికారిగా నాలుగు సంవత్సరాలు విధులు నిర్వహించిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ వెంకటసుబ్బయ్య లని ఘనంగా సత్కరించారు. బద్వేల్ నియోజకవర్గ మాదిగ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు యర్రబల్లె ఓబయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక మాదిగ ఉద్యోగులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, స్థానిక ప్రజాసంఘాల నాయకులు హాజరై అవార్డు గ్రహీతలకు శాలువాలు కప్పి మెమెంటో లతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు పాఠశాలలో కేవలం పాఠ్య బోధనకి పరిమితం కాకుండా రాబోయే తరాలకి ఆదర్శప్రాయుడుగా ఉంటూ, అంకితభావంతో పనిచేసి భవిష్యత్తులో జిల్లాస్థాయి నుండి రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ రాణించి జాతి బిడ్డలుగా అన్ని రంగాల్లోనూ ముందు ఉండాలని ఉపాధ్యాయుల సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు దేవానందం, సగిలి జాకోబు, ఓసూరి భాస్కర్, జాల గురయ్య,ఇసుకల జయచంద్ర బాబు, తలారి రత్నం, రాయపాటి పాపయ్య, సి.వి రమణయ్య, సగిలి సుమన్, గొడుగునూరు వీరయ్య, పిడతల వెంకటేష్, మరియు ఫ్రాన్సిస్, చాట్ల జగన్మోహన్, సి.వి. రమణ,, సోమిరెడ్డి పల్లె జయచంద్ర, నాగిపోగు రాజారావు, వద్దేపోగు రవి, సోమిరెడ్డి పల్లె బాలయ్య, ప్రజా సంఘాల నాయకుడు ముండ్లపాటి పిచ్చయ్య, ఎమ్మార్పీఎస్ నాయకుడు, నాగిపో ప్రసాద్, జాల రాజయ్య, గుడిమే గ్రేసియస్, గుడిసెలపల్లి రవి, రమణ, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీతోనే రాజమార్గం సుగమం



లక్కిరెడ్డిపల్లి; సెప్టెంబర్ 13, ప్రభాత వార్త

రాజుతోనే రాజవర్గమని లక్కిరెడ్డిపల్లి సివిల్ జడ్జి భరత్ కవల్ పేర్కొన్నారు శనివారం జాతీయ లోకాదళత్ కార్యక్రమంలో భాగంగా 870749 లక్షల రూపాయలు రికవరీ అయినట్టు కోర్టు వర్గాలు తెలిపాయి సందర్భంగా సివిల్ క్రిమినల్ భూతగాధలు పాత బకాయిలు సమస్యలు పరిష్కారం అయ్యాయి సందర్భంగా పోలీస్ స్టేషన్ వెళ్లి కోర్టు వరకు వెళ్లకూడదని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎంఎల్ రామచంద్రారెడ్డి బాలాజీ రెడ్డి అన్న కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## 33 కెవి విద్యుత్ లైన్ పరిశీలించిన ఏడి

తంబళ్లపల్లె సెప్టెంబర్ 13. ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె విద్యుత్ సమస్యల పరిష్కారంలో భాగంగా విద్యుత్ శాఖ ఏడి గోవిందరెడ్డి శనివారం విస్తృతంగా పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారు. ఉదయం తంబళ్లపల్లె విద్యుత్ సెక్షన్ గుర్రం కొండ నుండి 33 కెవి విద్యుత్తు లైన్ పరిధిలోని కుక్క రాజు పల్లి, కన్నెమడుగు, కోసువారిపల్లి వరకు విద్యుత్ లైన్ పరిశీలించారు. ఈ సందర్భంగా 33 కెవి విద్యుత్ లైన్ కు ఆటంకంగా ఉన్న చెట్ల తొలగింపు, డిస్కులు మార్పులపై విద్యుత్ సిబ్బంది చేపట్టిన పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ ఇంకా పలు లోటుపాట్లపై సత్వరం పరిష్కరించాలని విద్యుత్ సిబ్బందికి హుకుం జారీ చేశారు. ఆయన వెంట ఏ ఈ సురేంద్ర, సబ్ ఇంజనీర్ శేషు, లైన్ ఇన్స్పెక్టర్ భాస్కర్, లైన్మెన్లు శంకర, ఇంతియాజ్, శ్రీకాంత్, జనార్ధన్, మండలంలోని విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

ఎడ్యుకేషన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :

రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పిఎస్యు జాతీయ అధ్యక్షుడు మహమ్మద్ షఫీ ఉల్లా ఆర్ఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ బీఈడీ ఎంబీఏ ఎంసీఏ ఇంజనీరింగ్ తదితర ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 6,400 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77 రద్దు చేసి ఉన్నత విద్యను ప్రోత్సహించే విధంగా ప్రతి ఒక్క విద్యార్థికి స్కాలర్షిప్ ఫీజు నెంబర్స్మెంటు అందించాలని కోరారు. విద్యా సంవత్సరం పూర్త చేసుకున్న విద్యార్థులు లక్షలాది మంది విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు కాలేజీలలోనే ఉన్నాయని తెలిపారు. ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యాసంస్థలు యాజమాన్యం ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. కావునా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రిమోట్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని అన్నారు. భవిష్యత్ లో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పి ఎస్ యు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పిఎస్యు రాష్ట్ర కమిటీ సభ్యులు గోపి సురేష్ అయ్యన్న సురేంద్ర సుధీర్ శివ,సాయి కాశీ పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన సీఐ బాబు



సిద్ధవటం సెప్టెంబర్ 12 ప్రభాతవార్త

కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట తనిఖీ కేంద్రం సమీపాన శనివారం ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు విస్తృత వాహనాలు తనిఖీ చేపట్టారు ఈ సందర్భంగా సీఐ బాబు శనివారం మాట్లాడుతూ కడప ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో కడప డిఎస్పి వెంకటేశ్వర్లు సూచన మేరకు కడప చెన్నై జాతీయ రహదారి భాకరాపేట ఫారెస్ట్ తనిఖీ కేంద్రం వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టగా ద్విచక్ర వాహదారుల పత్రాలు లేని 10 ద్విచక్ర వాహనదారులకు ఒక్కో ద్విచక్ర వాహనానికి 185, రూ చొప్పున ఫైన్ వేశామని తెలిపారు వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో సిద్ధవటం, ఒంటిమిట్ట పోలీసులు పాల్గొన్నారు

## వెంకటేశ్వర స్వామికి పూజలు

సుండుపల్లి సెప్టెంబర్ 13, ప్రభాతవార్త

మండల పరిధిలోని ముదుంపాడు గ్రామం ఆరోగ్యపురం ఎం.జె.ఆర్ కాలనీలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూల అలంకరణ చేసి,స్వామివారికి అభిషేకం చేశారు. అనంతరం నైవేద్యం సమర్పించి, భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. వచ్చిన భక్తులు స్వామివారిని, ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు.

## వుట్టి శారద నాగశయణంకు మన సన్మానం



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

శ్రీ శ్రీ శ్రీ నందవరం చౌడేశ్వరి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్గా నియమించబడిన ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన వుట్టి శారద నాగశయణం ను మాజీ దేవాంగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రాగా నరసింహారావు మరియు హనుమాన్ నగర్ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానం సభ్యులు ఘనంగా సన్మానించారు. శనివారం ఆమె నివాసంలో కలుసుకున్న వారు వుట్టి శారద నాగశయణం దంపతులకు పూలమాలలు వేసి దృశ్యాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. నందవరం చౌడేశ్వరి దేవి ఆశీస్సులతో దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో రాగ పెద్ద నరసింహులు. రాగ వీరయ్య, అల్లి చంద్రశేఖర్, దేవరశెట్టి కొండయ్య, గిద్దలూరు సుబ్బరాయుడు, గిద్దలూరు రమణ, గిద్దలూరు బాలగంగాధర్, మచ్చ ఆదినారాయణ, చంటి, ముని తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై దాడులకు నిరసనగా దళిత రణభేరి



సుండుపల్లి, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:

బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతమ్ కుమార్ అధ్యక్షతన ఈనెల 24న ధర్నా చౌక్, గాంధీనగర్, విజయవాడలో జరిగే దళిత రణభేరి కార్యక్రమాని దళిత బిడ్డలు తరలిరావాలని అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ వెంకటరమణ, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు యుగంధర్ లు కోరారు. శనివారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుండుపల్లి మండలంలోని పెద్ద మాదిగపల్లి, రాయవరం, పింఛ గ్రామాలలో పర్యటించి దళిత రణభేరి గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. గత వైసిపి పరిపాలనలో, ప్రస్తుత టిడిపి పరిపాలనలో దళితులపై జరుగుతున్న దాడులకు నిరసనగా విజయవాడలో దళిత రణభేరి కార్యక్రమం జరుగుతుందన్నారు. పార్టీలు ఏవైనా దళితులకు జరుగుతున్న అన్యాయాలను, దాడులను అరికట్టేందుకు ఈ కార్యక్రమం అన్నారు. దేశంలో అత్యధికంగా దళితులపై దాడులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్నాయన్నారు. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్నయి కానీ, దళితులపై హత్యలు, హత్యాచారులు, దాడులు, దౌర్జన్యాలు, ఆగడం లేదు అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కార్యదర్శి పెద్దివిటి నరసింహులు, రాయచోటి అసెంబ్లీ అధ్యక్షుడు నాగేశ్వర్, పట్టణ అధ్యక్షుడు మహేష్, ప్రజలు పాల్గొన్నారు.

## చట్టబద్ధతతోనే మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

### మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



ఇటీవల ప్రొద్దుటూరు మున్సిపల్ పురపాలక సంఘ సమావేశ భవనంలో జరిగిన మున్సిపల్ సమావేశాన్ని చట్టబద్ధతని నిర్వహించామని కానీ తనకి ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆ సమావేశానికి చట్టబద్ధత లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు అన్నారు. శనివారం తన చాంబర్లో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 9న జరిగిన మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే వరద ఘర్షణలు సృష్టించి మున్సిపల్ కమిషనర్ను వెంటబెట్టుకుని విమర్శించారు. కా మున్సిపల్ కౌన్సిల్ ఉండగానే కమిషనర్ వెళ్ళిపోవడం సరికాదని వచ్చి కౌన్సిల్ కొనసాగించాలని తాము బతిమిలాడినట్లు ఎమ్మెల్యే మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. తాము ఎవరిని బతిమిలాడలేదని కమిషనర్పై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడంతోనే ఉన్నత అధికారుల మందలింపుతోనే కమిషనర్ సమావేశానికి హాజరయ్యారని అనంతరం సమావేశాన్ని కొనసాగించారే తప్ప తాము ఎవరిని బతిమిలాడలేదన్నారు. మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం లేకుండా ఎగ్జిబిషన్ టెండర్లను పిలువలేదన్నారు. కౌన్సిల్ ఆమోదం తర్వాతే ఎగ్జిబిషన్ టెండర్కు అనుమతి ఉంటుందన్నారు. స మావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లు సిఎస్ ఖాజా మోహిద్దీన్ పాతకోట బంగారు మునిరెడ్డి కౌన్సిలర్ పాతకోట వంశీధర్ రెడ్డి వైసిపి యువజన అధ్యక్షులు ద్వార్శల గురునాథరెడ్డి పాల్గొన్నారు.

## మదర్ తెరిసా సేవా వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణం నకు చెందిన స్వర్గీయ కాచన వీరారెడ్డి కాచన ఆదిలచ్చుమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులైన కాచన శ్రీనివాసరెడ్డి, రాజేశ్వరి సాయినాథరెడ్డిలు స్థానిక మదర్ తెరిసా సేవా వృద్ధాశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వృద్ధులకు అన్నదానం చేయడం సంతోషకరమన్నారు.

## కూటమి ధర్మాన్ని పాటించాలి



కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:

2024 కూటమి ప్రభుత్వం ఏర్పడి నప్పటి నుంచి కలిసి కట్టుగా పని చేసుకుంటున్నామని బిజేపి కడప జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి అన్నారు. ప్రధాని మోడీ సహకారం తో ఏపీ లో అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మాత్రం కూటమిలో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్నారు. అయితే కడపలో మాత్రం టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే మాధవి రెడ్డి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం కడపలో బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో సుబ్బారెడ్డి మాట్లాడుతూ రిమ్స్ లో బీజేపీ, జనసేన ఎవరిని సంప్రదించకుండా కేవలం టీడీపీ వారికే డైరెక్టర్ పదవులు ఇచ్చారన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి శంకుస్థాపన లకు వస్తామన్నా పట్టించుకోకుండా కార్యక్రమాల చేశారన్నారు. సహనం తో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ లు కలిసికట్టుగా ముందుకు వెళ్తున్నారు. కూటమి మధ్య సంబంధాలు దెబ్బతినేలా టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. కడప జిల్లాలో కూటమి సంబంధాలు సరిగ్గా లేవన్నారు. కడప పరిస్థితిని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ల దృష్టికి తీసుకుపోతామని చెప్పారు. కడప జిల్లాలోని కొన్ని నియోజకవర్గాలలో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికల ముందు బీజేపీ, జనసేన లేకుండా కార్యక్రమాలు చేపట్టేవారు కాదని, ప్రస్తుతం బీజేపీ, జనసేన ను పట్టించుకులేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కూటమి సంబంధాలు మెరుగు పడేలా చర్యలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ నాయుడు, బీజేపీ నాయకులు శివ నాయక్, రమణ చారి, లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

## మదనపల్లె జిల్లాపై స్పష్టమైన ప్రకటన చేయండి

### జిల్లా సాధన ఉద్యమకారుల డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

మదనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :

మదనపల్లె జిల్లా ఏర్పాటుపై కూటమి ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని జిల్లా సాధన ఉద్యమకారులు డిమాండ్ చేశారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు రెడ్డిసాహెబ్ ఆధ్వర్యంలో జిల్లా సాధనపై అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలో భాగంగా మంత్రివర్గం ఉపసంఘం ఏర్పాటు చేసి వైసిపి ప్రభుత్వం ఇష్టానుసారంగా చేసిన జిల్లాల పునర్విభజనపై ప్రజలు పడుతున్న ఇబ్బందులు గుర్తించి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మదనపల్లెను జిల్లా చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి మదనపల్లె జిల్లాకు సంబంధించి ఏ మాత్రం చర్యలు తీసుకోలేదన్నారు. కొత్త జిల్లాలపై కసరత్తు విషయంలో మదనపల్లె జిల్లా విషయం ఊసే లేదన్నారు. మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించకుంటే మదనపల్లె జిల్లా సాధన ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే షాజహాన్బాషా జరుగుతున్న పరిణామాలపై చొరవ చూపి మదనపల్లె ప్రజల జిల్లా ఆకాంక్షను నెరవేరేలా చూడాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రెడ్డిసాహెబ్, విసికే పార్టీ బాస్ అధ్యక్షులు పిటిఎం శివప్రసాద్, సిపిఐ నాయకులు క్రిష్ణప్ప, బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు, సిపిఐ మదనపల్లె నియోజకవర్గ కార్యదర్శి మురళీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా, మహబూబ్షేర్, జయశంకర్, బిందెల మనోహర్, తలారి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోండి

### ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్



కళాశాలల వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం

మదనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవురోజుల్లో విద్యార్థులకు సెలువులు ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరసింహ్ సర్వేపల్లి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవురోజుల్లో తరగతులు నిర్వహిస్తున్న నారాయణ జూనియర్ కళాశాల, శ్రీచైతన్య, డైమండ్స్కూల్, ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సెలవురోజుల్లో విద్యార్థులకు సెలువులు ఇవ్వకపోవడంతో విద్యార్థులు మానసికంగా వేదనకు గరవుతున్నారన్నారు. ప్రభుత్వం సెలవురోజుల్లో తరగతులు నిర్వహించరాదని చెబుతున్నా యాజమాన్యాలు యదావిధిగా కొనసాగిసున్నారన్నారు. విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగిస్తే కళాశాల ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అఫ్రీద్, జిల్లా కమిటీ సభ్యులు జయబాబు, నాయకులు అమీద్, మనోజ్, అనీల్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాలలపై హోమ్ మినిస్టర్ అనిత వ్యాఖ్యలు అబద్ధం

వేంపల్లి: సెప్టెంబర్ 13 (ప్రభాతవార్త):



రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలల భవనాలన్నీ పునాది దశలోనే ఉన్నాయని, వాటిని పూర్తి చేయాలంటే ఎక్కువ నిధులు అవసరమని, ప్రభుత్వం వద్ద అంత డబ్బు లేదని, అందువల్లనే ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని శుక్రవారం హోమ్ మినిస్టర్ అనిత వ్యాఖ్యానించడం చాలా దురదృష్టకరం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శనివారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇందులో ఏ మాత్రం వాస్తవం లేదు. అనిత వ్యాఖ్యలు పచ్చి అబద్ధాలు .బొంకరా బొంకరా పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయంత అన్నట్లు ఉంది అనిత వ్యాఖ్యలు అని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. ఒకసారి పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి తర్వాత మాట్లాడవలసిందిగా తులసి రెడ్డి అనితకు సూచించారు. పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలకు సంబంధించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి ఆసుపత్రి భవనాలు నూటికి నూరు శాతం పూర్తయ్యాయి. నర్సింగ్ కళాశాల భవనాలు నూటికి నూరు శాతం పూర్తయ్యాయి. మెడికల్ కళాశాల భవనాలు 60 శాతం పూర్తయ్యాయి. క్వార్టర్లు, మిగతా భవనాలు 60 శాతం పూర్తి అయ్యాయి. నేషనల్ మెడికల్ కమిషన్ సభ్యులు క్షేత్రస్థాయిలో పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలను పరిశీలించిన తర్వాతనే అక్కడ ప్రభుత్వ వైద్య కళాశాల నిర్వహించేందుకు అన్ని హంగులు ఉన్నాయని భావించి 2024 25 విద్యా సంవత్సరానికి 50 ఎంబిబిఎస్ సీట్లు కేటాయిస్తూ 2024 ఆగస్టు 16న లెటర్ ఆఫ్ పర్మిషన్ , అనగా అనుమతి పత్రం ఇవ్వడం జరిగింది. కానీ అప్పటికే ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయాలనే దురుద్దేశం కూటమి ప్రభుత్వానికి ఉంది కాబట్టి 2024 సెప్టెంబర్ 11న పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలకు మంజూరు చేసిన 50 ఎంబిబిఎస్ సీట్లు వద్దు అని రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ మెడికల్ కమిషన్ కు లేఖ రాసింది. దీనివలన 2024 25 విద్యా సంవత్సరానికి 50 ఎంబీబీఎస్ సీట్లు, 2025 26 విద్యాసంవత్సరానికి మరో 150 ఎంబిబిఎస్ సీట్లు,మొత్తం 200 ఎంబిబిఎస్ సీట్లు రాష్ట్రం కోల్పోయిందని తులసి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వైద్య విద్యను ప్రైవేట్ పరం చేయడం, ఎంబిబిఎస్ సీట్లను అమ్ముకోవడం అనేది తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడైన ఎన్టీఆర్ ఆశయాలకు పూర్తి విరుద్ధం. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పునరాలోచించి ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేస్తూ జారీచేసిన జీవో 590ని వెంటనే ఉపసంహరించుకోవాలని తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా పక్షోత్సవాలు



కడప కార్పొరేషన్ సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:

ఈ నెల17వ తేదీన గౌరవ దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా పక్షోత్సవాల సంబందించిన సేవా పక్వాడ జిల్లా స్థాయి కార్యాశాల కార్యక్రమం నిర్వహించినట్లు బిజెపి కడప జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. శనివారం కడపలో బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకుని, సెప్టెంబర్ 17 నుంచి మహాత్మా గాంధీజీ జయంతి అక్టోబర్ 2వ తేదీ వరకు దేశవ్యాప్తంగా జరగనున్న సేవా పక్షోత్సవాలు మన సమాజానికి, మన దేశానికి అందించే నిస్వార్థ సేవను మరోసారి చాటిచెప్పే గొప్ప అవకాశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ పార్టీ ఆదర్శాలు, సమాజానికి ఇచ్చే సేవాభావాన్ని ప్రజల్లో విస్తరింపజేసేందుకు ఇది ఒక అద్భుతమైన కార్యక్రమంమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణ యాదవ్, చలపతి, లక్ష్మీనారాయణ రెడ్డి, పి.సురేష్, భీరం సుబ్బారెడ్డి, ఉట్టి శ్రీనివాసులు, లక్ష్మణ్ రావు, కళ్యాణ్, బొమ్మన విజయ్, సురేంద్ర, ప్రవీణ్, ఓబులేసు, సాయి, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈఓకు ఆమ్ఆద్మీ వినతిపత్రం



వేంపల్లి: సెప్టెంబర్ 13 (ప్రభాత వార్త):

వేంపల్లి పట్టణం లోని ప్రజలు చిన్న పెద్ద తేడా లేకుండా రోజురోజుకు విషజ్వరాల బారిన పడుతున్న అంశంపై ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా, కో కన్వీనర్ దాదా పీర్ వేంపల్లి గ్రామపంచాయతీ ఈవో నాగభూషన్ రెడ్డిని కలిసి పారిశుద్ధ్య సమస్యల పైన వినతిపత్రం ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రహమతుల్లా మాట్లాడుతూ వీధుల్లో కాలువలు నిండిపోవడం వల్ల విపరీతమైన విషపూరిత దోమలు పెరిగిపోయాయి. దోమల కాటుకు ఊరిలోని జనాలందరూ చిన్న పెద్ద తేడా లేకుండా విషజ్వరాలు బారిన పడుతున్నారని మరియు ప్రతివీధికి 30 సంఖ్యలో పందులు, కుక్కలు ఉన్నాయని వెంటనే దోమల, కుక్కల నివారణ చర్యలు తీసుకొని కాలువ బూడిదలు పూర్తిస్థాయిలో తీసే చర్యలు తీసుకోవాలని వారు ఈవో ని కోరినట్టు రహమతుల్లా అన్నారు. ఈ కార్యక్రమంలో వేంపల్లి ఆప్ మండల సభ్యులు షఫీ భాయ్, ఎస్ఎండి గౌస్, సమీర్, తదితరులు పాలొగొన్నారు.

## గాయాలతో బయటపడిన చిన్నమ్మ

వాల్మీకిపురం, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :



ఎక్స్ప్రెస్ రైలు నుంచి కిందపడిన వివాహిత మహిళ ప్రాణాలతో బయటపడిన సంఘటన శనివారం వాల్మీకిపురంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ముదిగుబ్బ పంచాయతీ కురాళ్లపల్లె తాండాకు చెందిన శంకర్ నాయక్ భార్య చెన్నమ్మ (47) సొంతూరు నుంచి రైలులో కుమారుడితో కలిసి తిరుపతికి బయలు దేరింది. వాల్మీకిపురం మీదుగా వెళ్తుండగా చెన్నమ్మ హఠాత్తుగా కిందపడిపోయింది. దీంతో గాయాలతో చెన్నమ్మ అపస్మాకరస్థితిలోకి వెళ్లిపోయింది ఉదయం 6గంటల సమయంలో వాకింగ్ వెళ్లే పాదచారులు రైలునుంచి ఎవ్వరో మహిళ కింద పడిపోయిందని గుర్తించి రైల్వేస్టేషన్ మాస్టర్కు సమాచారం అందించారు. బాధితురాలికి శరీరంతో పాటు తలకు గాయమైంది. ఈ విషయాన్ని గుర్తించిన స్టేషన్ మాస్టార్ హుటాహుటిన 108కి సమాచారం అందించి బాధితురాలిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యసేవలు అందించారు. చెన్నమ్మ కోలుకున్న తన కుమారుడే రైలు నుంచి తోసేసాడని కంటతడి పెట్టుకుని ఆసుపత్రి నుంచి బయలుదేరి వాల్మీకిపురం నుంచి ముటగుబ్బకు ఉదయం వెళ్లే 9 గంటల ప్యాసింజరు రైల్లో మళ్లీ సొంతూరికి వయనమై వెళ్లిపోయింది.

## మున్సిపల్ సమావేశంపై ఎమ్మెల్యే వరద వ్యాఖ్యలు అసంబంద్ధం

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

ఈనెల 9న జరిగిన మున్సిపల్ సమావేశంపై స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి వ్యాఖ్యలు అసంబంద్ధమని, రాజకీయాలు చేయటం మాని ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే వరద దృష్టి పెట్టాలని ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఎస్ ఇర్ఫాన్ భాషా సూచించారు. శనివారం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశంలో చైర్పర్సన్ ఉండగానే కమిషనర్ అనూహ్యంగా సభ వదిలి వెళ్లిపోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సమావేశంలో కోరం సభ్యులు ఉన్న నేపథ్యంలో సభను నడిపే హక్కు పూర్తిగా చైర్మన్ దే అని స్పష్టం చేశారు. అయితే ఆ సమావేశంపై ఎమ్మెల్యే నంద్యాల వరదరా రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు చట్టబద్ధమైన సమావేశానికి చట్టబద్ధత లేదని చెప్పడం ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమే అని విమర్శించారు సభ చట్టబద్ధమా కాదా అన్నది ఎమ్మెల్యే మాట్లాడే విషయం కాదని తేల్చి చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన సమావేశాన్ని కమిషనర్ వదిలి వెళ్లిపోవడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని చివరకు గత్యంతరం లేక సభను కమిషనర్ కొనసాగించారన్నారు అదే సమయంలో ఎమ్మెల్యే వరదపై ఆయన విమర్శలు గుప్పించారు. ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు గడిచిన ప్రొద్దుటూరులో ఒక్క అభివృద్ధి పని కూడా పూర్తి కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి నిధులు తెచ్చుకోలేకపోయారని విమర్శించారు. రైతులు యూరియా కోసం తంటాలు పడుతున్న ఎమ్మెల్యే మాత్రం మోనం వహించడం సరికాదని ఆరోపించారు. సమావేశం వాయిదా పడిపోయి ఉంటే ప్రొద్దుటూరు ఎగ్జిబిషన్ వేలం పాట కూడా జరగకుండా పోయేదని తెలిపారు పట్టణ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## హార్టికల్చర్ పీహెచ్డీ ఎంట్రన్స్‌లో
# ఆల్ ఇండియాలో ఫస్ట్ ర్యాంక్

రామాపురం సెప్టెంబర్13. ప్రభాతవార్త :



ఇటీవల జరిగిన హార్టికల్చర్ పీ హెచ్డి ఎంట్రన్స్ లో ఆల్ ఇండియా ఫస్ట్ ర్యాంక్ 400 గాను 244 మార్కులు సాధించి ఆల్ ఇండియాలో మొదటి ర్యాంక్ సాధించారు. అన్నమయ్యజిల్లా రామాపురం మండలం కసి రెడ్డి గారి పల్లెకు చెందిన ఏనుగుల నవీన్ ఇటీవల పిహెచ్డి ఎంట్రన్స్ లో మొదటి ర్యాంకు సాధించారు. ఈయన తల్లి ఉమాదేవి అంగన్వాడి టీచర్. తండ్రి గంగాధర్ 2022లో అనారోగ్యంతో మృతి చెందాడు. విద్యాభ్యాసం వేంపల్లిలో అమ్మమ్మ గారి ఊర్లో ఒకటో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు శారదా నిలయం హైస్కూల్లోను. 9. 10తరగతులు జిల్లా పరిషత్ హై స్కూల్ వేంపల్లి లోను, హార్టికల్చర్ రెండు సంవత్సరాలు అనంతపురం జిల్లా మడకశిరలో. అనంతరం బిఎస్సి హార్టికల్చర్. ఎం ఎస్సీ ఉద్యానవన కళాశాల నందు అనంతరాజుపేట. కోడూరు నందు విద్య పూర్తి చేశాడు. అనంతరం ఇటీవల రాసిన హార్టికల్చర్ పీహెచ్డీ ఎంట్రన్స్ లో ఆల్ ఇండియా మొదటి ర్యాంకుసాధించారు. ఈ అబ్బాయికి తల్లి ఏనుగుల ఉమాదేవి అంగన్వాడి టీచర్ తండ్రి తండ్రి ఇటీవల అనారోగ్యంతో 2022 సంవత్సరంలో మృతి చెందారు. తల్లి అదే గ్రామంలోనే అంగనవాడి టీచర్గా పనిచేస్తున్నది. తమ్ముడు తొమ్మిదో తరగతి రామాపురం గౌతం హైస్కూల్ నందు విద్యాభ్యాసం కొనసాగుతున్నారు.

# పరవళ్ళు తొక్కుతున్న పెన్నమ్మ




సిద్ధవటం సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

సిద్ధవటం ఎగువ ప్రాంతాలైన కడప మైదుకూరు జమ్మలమడుగు కర్నూలు, ఆళ్లగడ్డ నంద్యాల అనంతపూర్ పలు గ్రామాల్లో కురిసిన భారీ వర్షాలకు సిద్ధవటం పెన్నానదిలో వరద నీరు భారీగా చేరడంతో పిన్నమ్మ పరవళ్ళు తొక్కుతూ ఉండడంతో అధికారులు లోతట్టు గ్రామాలైన ఆకుల వీధి, గాండ్లపాలెం, వంతాటిపల్లి పలు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు ఈ సందర్భంగా ఒంటిమిట్ట సిఐ బాబు శనివారం మాట్లాడుతూ సిద్ధవటంలో వంతెనపై వరద నీరు భారీగా చేరుతుందని చేపలు వేటకు వెళ్లే జాలర్లు వేటకు వెళ్లకూడదని పెన్నా వద్ద పలు రహదారిలో సూచిక బోర్డు ఏర్పాటు చేస్తున్నామని కొత్త వ్యక్తులు ఎవరైనా పెన్నా వద్దకు వస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం తెలపాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు అన్నారు.

## గవితిమ్మరాయ స్వామి వారికి ప్రత్యేకపూజలు

రామసముద్రం సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మండలంలోని దిన్నిపల్లె సమీపంలోని కొండపై వెలిసిన గవితిమ్మరాయ స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బట్టర్ స్వామివారికి ఉదయం ఆలయాన్ని శుద్ధిచేసి అర్చనలు,అభిషేకలు నిర్వహించి స్వామివారిని పుష్పాలతో అలంకరణ చేసి భక్తులకు దర్శన బాగ్యం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు గోవిందా గోవిందా అంటూ నామస్మరణలతో మారి మ్రోగిన గెవితిమ్మ రాయస్వామి ఆలయం.అలాగే మండల కేంద్రంలోని చెంబకూరు రోడ్డులో ఉన్న శనేశ్వరస్వామి ఆలయం లో స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు నిర్వహించిన పూజారి నాగార్జున భక్తులకు స్వామివారిని దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ధరలు లేక నష్టపోతున్న టమోటా రైతులు

### ఆదుకోవాలంటూ రైతులు విన్నపాలు

మదనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :



గత వారం రోజులుగా టమోటాకు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలంటూ టమోటా రైతులు విన్నవిస్తున్నారు. శనివారం మదనపల్లె మార్కెట్‌యార్డులో 10కిలోల టమోటాబాక్స్ రెండవ రకం రూ.100నుంచి 130ల వరకు ధరలు పలికాయి. మొదటి రకం రూ.160నుంచి 180ల వరకు ధరలు పలికాయి. ఈ ధరలతో రైతులకు గిట్టుబాటు కాక తీవ్రంగా నష్టాలు చవిచూస్తున్నారు. కొందరు టమోటాలను పొలాల్లోనే వదిలివేస్తున్నారు. దిగుబడి తక్కువగా ఉన్న ధరలు మాత్రం పెరగకపోవడం విశేషంగా ఉంది. మార్కెట్‌యార్డుకు కేవలం 129 మెట్రిక్ టన్నులు మాత్రమే టమోటాలు వచ్చాయి. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ లేకపోవడం వల్లే ధరలు పెరగడం లేదని వ్యాపారస్తులు చెబుతున్నారు. మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలోని మదనపల్లె మార్కెట్‌యార్డుతో పాటు ములకలచెరువు, గుర్రంకొండ, అంగళ్ళు మార్కెట్ యార్డులకు టమోటాలు రైతులు తీసుకెలుతారు. ఏడాడిపొడవునా ఈ రెవెన్యూ డివిజన్ పరిధిలో టమోటా పంటను రైతుల జీవనాధార పంటగా సాగు చేస్తారు. టమోటా వ్యాపార లావాదేవీలకు మదనపల్లె మార్కెట్‌యార్డు రాష్ట్రంలోనే పేరుపొందింది. కూటమి ప్రభుత్వం స్పందించి టమోటా రైతులను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పంచాయితీలకు 15వ ఫైనాన్స్ నిధులు

నిమ్మనపల్లె, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :

మండలంలో ఉన్న పది గ్రామ పంచాయితీలకు 15వ ఫైనాన్స్ నిధులు రూ.6.68కోట్లు మంజూరు అయినట్లు ఎంపిడిఓ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంజూరైన నిధులను సంబంధిత గ్రామ పంచాయితీల్లో పనిచేసే అంబూర్స్‌మెన్, కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించనున్నట్లు తెలిపారు. పంచాయితీల్లోని విద్యుత్ దీపాలు, తాగునీరు, పారిశుద్ధ్య పనులకు ఉపయోగించనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## సప్పలమ్మ అమ్మవారి ఆలయంలో
# నవరాత్రి ఉత్సవాలు

మదనపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త



మదనపల్లి రూరల్ సిటిఎం క్రాస్ రోడ్డు లో వెలసిన శ్రీ సప్పలమ్మ అమ్మవారి ఆలయంలో ఈనెల 22 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయని సర్పంచ్ బండపల్లె ఈశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిరోజూ సాయంత్రం అమ్మవారికి అభిషేకం, అలంకరణ వేడుకగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లు, ఇతర పండ్ల రసాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. అదేవిధంగా మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం వుంటుంది. అక్టోబరు 2వ తేదీ విజయదశమినాడు అమ్మవారికి ప్రత్యేక పూజలు, దుర్గాష్టమి రోజున చండీ హోమం నిర్వహిస్తారు.భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని సర్పంచ్ ఈశ్వరమ్మ కోరారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి భాద్యత..



వేంపల్లె: సెప్టెంబర్ 13 (ప్రభాత వార్త)):

పర్యావరణ పరిరక్షణలో భాగంగా శనివారం వేంపల్లె పట్టణంలోని పవిత్ర పాపాఘ్ని నది ఒడ్డున వెలిసిన శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం (ఎద్దులకొండపైన ) ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినట్లు బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుష్మా తెలిపారు. సుష్మా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి భాధ్యత అని అన్నారు. వాయువుల సమతుల్యతను కాపాడటమే కాకుండా భవిష్యత్తు తరాల వారికి ఆరోగ్య కరమైన వాతావరణాన్ని అందించాలంటే వన సంరక్షణ తప్పని సరి అని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం పలు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి మాజీ ఛైర్మన్లు కొండయ్య, పీవీ రమణ, సింగారెడ్డి రజనీకాంత్ రెడ్డి, ఆలయ అర్చకులు హరిప్రవీణ్, నల్లగారి కృష్ణారెడ్డి, బీజేపీ నేతలు ప్రసాద్ రెడ్డి, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భాద్రపద మాసం పూజాభిషేకాలు

గోపవరం. సెప్టెంబర్.13. ప్రభాతవార్త



బద్వేలు నియోజకవర్గంలోని గోపవరం మండలం వల్లేరవారిపల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామికి భాద్రపద మాసం పూజాభిషేకాలను అంగరంగ వైభవంగా శనివారం నిర్వహించడం జరిగింది, స్వామివారికి ప్రత్యేక అలంకరణ కార్యక్రమాన్ని చేశారు,ప్రత్యేక అలంకరణలో ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని భక్తులు కన్నుల పండుగ దర్శించుకున్నారు,భక్తులు మాట్లాడుతూ మాకు అనారోగ్య సమస్యలు, చీడ,పీడ గ్రహ దొషాలు,అనుకున్న సమయంలో తొలగిపోతుంది అని తెలిపారు,శ్రీ లక్ష్మీనరసింహస్వామి కుటుంబ సభ్యులు ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.



## ఐదు లీటర్లు నాటు సారాయి పట్టివేత...

ముద్దనూరు. సెప్టెంబర్ 13. ప్రభాతవార్త;

పట్టణం పరిధిలోని జమ్మలమడుగు రహదారిలోనీ శివాలయం సమీపంలో మండలంలోని ఉప్పులూరు గ్రామానికి చెందిన కొరకుటి విజయ్ కుమార్ శనివారం నాడు నాటు సారాయి విక్రయిస్తుండగా పోలీసులకు సమాచారం రావడంతో ఎస్సై తోటి సిబ్బందితో కలిసి వెళ్లి వారి వద్ద నుంచి ఐదు లీటర్ల నాటు సారాయిని స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసి జమ్మలమడుగు కోర్టుకు తరలించి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు.

## జాతీయ లోక్‌అదాలత్లో 78 కేసుల పరిష్కారం



కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్

పీలేరు, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త:

జాతీయ లోక్ అదాలత్లో 78 కేసులు పరిష్కారమైనట్లు జిల్లా 7వ అదనపు జడ్జి ఆర్. శ్రీలత అన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో నిర్వహించిన జాతీయ లోక్ ఆదాలత్లో ఇరువర్గాలను ఒప్పించి వారి అభిప్రాయం మేరకు రాజీమార్గం ద్వారా వివిధ కేసులకు సంబంధించి 78 కేసులు పర్కిరించి రూ.24,28,548 రికవరీ అయినట్లు జడ్జి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి జియావుద్దీన్ షేక్, న్యాయవాదులు చిన్నరెడ్డెప్ప. రమణారెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.సి. పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చివరి ప్రయాణానికి చేయూతగా మేఐహెల్ప్యు

ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త :



స్థానిక ప్రభుత్వాసుపత్రి నందు గుర్తుతెలియని వ్యక్తి మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు లేకపోవడంతో హాస్పటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మేఐహెల్ప్యు ఫౌండేషన్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్రాను సంప్రదించగా వారు స్పందించి శనివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా,టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్, కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిషెట్టి వెంకటాలక్షుమ్మ సుమన్ బాబు, ప్రసన్న కుమార్,సురేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## కళకు వైభవం తెచ్చిన థిల్లానా

మదనపల్లె క్రైమ్, సెప్టెంబర్ 13 ప్రభాతవార్త.

మదనపల్లె లో చౌడేశ్వరి కల్యాణ మండపంలో జరిగిన థిల్లానా ది మెగా ఫెస్ట్ ఆఫ్ టాలెంట్ సాంస్కృతిక పోటీలను మదనపల్లె డీఎస్పీ మహేంద్ర జ్యోతి ప్రజ్వళనతో ప్రారంబించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ కళలు మన భారత సంస్కృతికి చిహ్నాలని వాటిని ఎపుడు ప్రోత్సహిస్తూ గుర్తు చేసుకుంటూ ఉండాలన్నారు. థిల్లానా సంస్థ కళకు చేస్తున్న సేవ అమోఘమని ఎంతో మంది విద్యార్థుల ప్రతిభకు పట్టంకట్టిన ఈ సంస్థ కు రాబోవు కాలంలో కూడా మన అందరి సహాయ సహకారాలు అందివ్వాలని కళలను కళాకారులను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమం లో రెండో పట్టణ సిఐ రాజారెడ్డి, థిల్లానా సంస్థ వ్యవస్థాపకులు వెంకీ తదితరులు పాల్గొన్నారు.



# నిత్య అనుసరణీయ ఆచరణీయ గ్రంథం భగవద్గీత





గోపవరం. సెప్టెంబర్. 13. ప్రభాతవార్త.

రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక రాచపూడి నాగభూషణం ఫంక్షన్ హాల్ నందు భగవద్గీత సప్తాహ ప్రవచన కార్యక్రమంలో చివరి రోజు చిన్మయామిషన్ అధ్యక్షులు స్వామి తురియానంద సరస్వతి వారు పాల్గొన్నారు. స్వామివారి తమ ప్రవచనం లో భగవద్గీత రహస్యాలను బోధిస్తూ భగవద్గీత జ్ఞానాన్ని శోధించి మదించాలంటే మన జీవితకాలం సరిపోదని ,అంత గొప్పదైన గ్రంథం భగవద్గీత అని చెప్పారు. గీతను మనం శోధించే కొద్దీ ఎన్నో విలువైన విషయాలు మనకు గోచరిస్తూ ఉంటాయని స్వామి వారు సెలవిచ్చారు. మనిషిగా పుట్టినవాడు నిజమైన మనిషిగా ప్రవర్తించాలంటే భగవద్గీత సారాంశాన్ని అనుసరిస్తూ ఆచరిస్తూ ఉండాలని స్వామి తురీయానంద సరస్వతి వారు తెలియజేశారు. భగవద్గీత సారాంశం ఏ కులానికో ఏ మతానికో ఏ ప్రాంతానికో ఏ దేశానికో పరిమితం కాదు. దాన్ని మత భావనలో చూస్తే చాలా విలువైన గురువును, నిజమైన స్నేహితుని కోల్పోయినట్టు అని చెప్పారు. పనిని ఎలా చేయాలి? ఫలితాన్ని ఎలా స్వీకరించాలి? మనిషి వస్తువుల పట్ల ఎలా మెలగాలి? మనుషుల పట్ల ఎలా మెలగాలి? వ్యామోహాన్ని పెంచుకుంటే వచ్చే ఫలితాలు ఏవీ? ధ్యానం గొప్పతనం ఏమి? దాని విలువను ఎలా తెలుసుకోవాలి? నిత్య కర్మలను ఎలా చేయాలి? ఎవరి కొరకు చేయాలి? అలాగే మనిషి తీసుకొనే ఆహారం ఎలా ఉండాలి? ఎంత ఆహారం స్వీకరించాలి? భగవంతుని పట్ల పూజ ఎలా చేయాలి? మరియు ఇతరుల పట్ల ఎలా మెలగాలి? అని గొప్ప గొప్ప విషయాలను భగవద్గీత బోధించిందని చెప్పారు .ప్రతి జీవి భగవంతుని సృష్టే ప్రతి మనిషి మరియు జీవిలో భగవంతుని అంశ ఉంటుందని, ఇలాంటి నిజాన్ని తెలుసుకోలేక మనిషి ఒకరిని ఒకరు ద్వేషించే స్థితిలో ఉన్నామని చెప్పారు. ఇలా అనేక గొప్ప గొప్ప విషయాల సమాహారం భవద్గీత ని బోధించారు .ఒక విద్యార్థి, ఒక ఆటగాడు ,ఒక ఉద్యోగి ,ఒక వ్యాపారి ఒక భక్తుడు, ఒక గృహస్థుడు ,ఎలా తన జీవితంలో తన గోల్స్ ను ఎలా సాధించుకోవాలో తెలుసుకోవాలంటే ఒక భగవద్గీత సారాంశం చాలు అని చెప్పారు .మన జీవన గీతే భగవద్గీత అని, నాటి నుండి ప్రతి పిల్లవానికి భగవద్గీతను పరిచయం చేయాలని బోధించాలని చెప్పారు. కార్యక్రమంలో చివరి రోజు న భగవద్గీత విశిష్టతను, వైశిష్ట్యాన్ని అవసరాన్ని బోధించారు. కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు అంకయ్య మాట్లాడుతూ సేవాసమితి విద్యార్థుల కొరకు, యువకుల కొరకు, భక్తుల కొరకు అనేక కార్యక్రమాలు గతంలో చేపట్టామని చెప్పారు, స్వామీజీల సహకారంతో, ఆశీస్సులతో గీతా ప్రవచనాలు, వ్యక్తిత్వ వికాస తరగతులు, యువజన సమ్మేళనాలు నిర్వహించామని చెప్పారు. భవిష్యత్తులో ప్రజల సహకారంతో మరిన్ని విలువైన కార్యక్రమాలను బద్వేల్ ప్రజల కొరకు చేపడుతామని చెప్పారు. రామకృష్ణ ప్రభ మాస పత్రికను చదవాలని ఇది విద్యార్థులకు, గృహస్థులకు ప్రతి ఒక్కరికి విలువైన సమాచారాన్ని ఇస్తుందని, దీనిని ప్రతినెలా చదవాలని అనేక విషయాలను తెలుసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బద్వేల్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రాచపూడి సాయికృష్ణ అసిస్టెంట్ ప్రొఫెసర్ రాచపూడి దిలీప్ గుప్తా రామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు అంకయ్య, కార్యదర్శి అమరేంద్ర నాథ్ రెడ్డి, కోశాధికారి ఆది కృష్ణారెడ్డి సభ్యులు నాగేశ్వరరావు, నందా, రమణ, సుబ్బరాయుడు, కృష్ణ, రామాంజనేయరెడ్డి, రాఘవరెడ్డి, రామ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు. మరియు బద్వేల్ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షురాలు కటారు కిరణ్ కుమారి ఈ కార్యక్రమానికి అన్ని విధాలుగా సహకరించిన రాచపూడి సాయికృష్ణ రాచపూడిదిలీప్ గుప్తా, ప్రిన్సిపాల్ బసవయ్య మరియు ఇతరులకు నిర్వాహకులు రామకృష్ణ సేవా సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలియజేసినారు. కార్యక్రమం గురు వందనం తో ముగిసినది. హాజరైన భక్తులందరికీ అల్పాహార ఏర్పాట్లు చేయడం జరిగినది.

# ప్రొద్దుటూరు ను జిల్లా చేయాలి.జిల్లా సాధన సమితి

మైదుకూరు, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త:



స్థానిక కడప రోడ్డు యంపిడిఓ ఆఫీస్ ఆవరణ యందు ప్రొద్దుటూరు జిల్లా సాధన సమితి జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులచే మైదుకూరు తాలూకా ఏపీయన్జీజీఓ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.చంద్రమోళి ప్రధాన కార్యదర్శి యం.రాఘవయ్య గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తాలూకా అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు జిల్లా సాధనకు మద్దతుగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో కన్వీనర్ డాక్టర్ నాగ దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు జిల్లా సాధన సమితికి మద్దతు తెలియజేయ వలసిందిగా కోరారు. సి వి సురేష్ మాట్లాడుతూ చారిత్రాత్మకంగా ప్రొద్దుటూరు యొక్క కీర్తిని,చరిత్రను తెలియచేస్తూ ప్రొద్దుటూరు రామ చంద్రా ప్రభువుల వారు నడయాడిన నేల, స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించినది అని చెబుతూ ప్రొద్దుటూరు జిల్లా చేయవలసిన ఆవశ్యకతను వివరించారు. ప్రొద్దుటూరు ఎన్జీవో ప్రెసిడెంట్ రఘురామి రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు జిల్లా చేయడం వల్ల ప్రభుత్వానికి అదనపు భారము ఏమి పడదని ఉదాహరణలతో తెలిపారు. ఎస్.ఆర్.వి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు జమ్మలమడుగు మైదుకూరు నియోజకవర్గాలతో జిల్లా ఏర్పడితే అటు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది మరియు వ్యవసాయ పరంగా బాగా అభివృద్ధి చెందుతుంది అలానే జీవ,ప్రకృతి వైవిధ్యం ఘనమైన సాంస్కృతిక రాజకీయ వారసత్వం కలిగిన ప్రొద్దుటూరు ను జిల్లాగా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు.స్పందన రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ తాను కూడా మైదుకూరు నియోజకవర్గ వాసినని ప్రొద్దుటూరు మైదుకూరు మధ్య దూరం కడపతో పోలిస్తే చాలా తక్కువ అని అంతేకాక మైదుకూరు వాసులు ఎక్కువగా ప్రొద్దుటూరు వైపు మొగ్గు చూపుతారని కాబట్టి పరిపాలన సౌలభ్యం కోసం ప్రొద్దుటూరు జిల్లా ఏర్పాటు తప్పనిసరి అని తెలిపారు. భాస్కర్ రావు మాట్లాడుతూ ప్రొద్దుటూరు కంటే చిన్న పట్టణాలు జిల్లాలుగా మారుతున్నాయని మనం పోరాడకపోతే రాజకీయంగా సామాజికంగా వెనుకబడవలసి వస్తుందని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో జె.ఏ.సి నాయకులు గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఎన్ వి శివారెడ్డి, వెంకటేష్, శశిధర్ రెడ్డిసుజాత ,సాదక్ భాషా, షఫీ , స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.ఇంకా ఈ సమావేశంలో అధ్యక్షులు చంద్రమోళి మాట్లాడుతూ ప్రొద్దుటూరు జిల్లా సాధన సమితి జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడడం స్వాగతిస్తున్నామని ఇప్పుడు ప్రొద్దుటూరు జిల్లాగా ప్రకటించడం అత్యవసరమని చెప్పారు. ప్రధాన కార్యదర్శి యం. రాఘవయ్య మాట్లాడుతూ ప్రొద్దుటూరు జిల్లా చేయడానికి అన్ని అనుకూలతలు ఉన్నాయని ప్రొద్దుటూరు తర్వాత పట్టణాలుగా ఏర్పడిన అనేక పట్టణాలు ఈరోజు జిల్లాలుగా మారుతున్నాయని మరి ప్రొద్దుటూరు జిల్లాగా చేయకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో యం. రాఘవయ్య ఉద్యోగులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరంలో ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య



ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 13, ప్రభాతవార్త :

నియోజకవర్గ పరిధిలోని గోపవరం గ్రామం నందు శ్రీశ్రీ హోలీస్టిక్, అభిలాష్ నేత్ర వైదశాలల ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరన్ని నిర్వహించారు. ఈమెగా వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయడంతోపాటు ఉచితంగా మందులను ఇస్తారని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య, యువనాయకుడు బచ్చల వీరప్రతాప్ తెలిపారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పట్నం లక్ష్మణ్, స్థానిక నాయకులు అంజి,బాలయ్య,సుబ్బరాయుడు,డీలర్ భాస్కర్, బాషా, సుబ్బరావు, పుల్లయ్య, నాగరాజు, రాము, గంగాధర్ యాదవ్, నల్లంసుబ్బ, వెంకటరాముడు, కొండయ్య, రమేష్ పాల్గొన్నారు.

## వాకర్స్ ఇంటర్నేషనల్ ఎలెక్ట్ గవర్నర్గా చేజర్ల

( అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)


వాకర్స్ ఇంటర్నేషనల్ ఎలక్ట్ గవర్నర్ గా ఏకగ్రీ వముగా రాజంపేటకు చెందిన చేజర్ల సుబ్రహ్మణ్యం రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తిరుపతి లో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 302 క్యాబినెట్ సమావేశం జరిగినది.శరత్ కుమార్ రాజు,వైస్ ప్రెసిడెంట్ (2024) ఆధ్వర్యం లో సమావేశం జరిగినది. రోజు వారి నడక,45నిముషాములు నడుచుట వలన బీపీ,షుగర్, కొలెస్ట్రాల్ తగ్గి ఆరోగ్యముగా ఉండడానికి నడక సహకరిస్తుందని తెలిపారు.వాకర్స్ ఇంటర్నేషనల్ నందు డిస్ట్రిక్ట్స్ గవర్నర్స్ ,రీజినల్ కౌన్సిలర్స్,ఏరియా వైస్ ప్రెసిడెంట్స్,ఛైర్ పర్సన్స్ పదవులు అధిరోహ్నిచుటకు ఏరియా వైస్ సెలెక్ట్ చేయడం కోసం సమావేశం పెట్టుకున్నారు, డిస్టిక్ 302.గవర్నర్ గా చేజర్ల సుబ్రహ్మణ్యం రాజుని ఎన్ను కోవడం జరిగినది. ఈ సమావేశంలో ఎలక్ట్ ప్రెసిడెంట్ డాక్టర్ రవిరాజు, డిస్టిక్ గవర్నర్ మాధవనాయుడు,పాస్ట్ వైస్ ప్రెసిడెంట్స్ కోనేటి రవిరాజు, శరత్ కుమార్ రాజు,వేలూరు నుండి వినాయగం, మనోహర్, పాండ్యన్, రమేష్, పుత్తూరు నుండి మునికృష్ణ, రామ్మోహన్ వర్మ వాకర్స్ సభ్యులు శంకర్ రాజు,సురేష్ రాజు,పాల్గొని చేజర్ల వారికి అభినందనలు తెలియ జేశారు.



## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం


జమ్మలమడుగు, సెప్టెంబరు 13, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పట్టణం గుడం చెరువులో ఉన్న జ్యోతి మనో వికాస కేంద్రం (మానసిక వికలాంగుల కేంద్రం)లో ఉన్న మానసిక అభాగ్య చిన్నారులకు రోటరీ క్లబ్ సెక్రటరీ అయిన ఇ.సంజీవరాయుడు, రోటరీ క్లబ్ 3160 అసిస్టెంట్ గవర్నర్ కె.మురళీధర్‌రెడ్డి మరియు జోనల్ సెక్రటరీ కుందా భాస్కర్ సమక్షంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు, ముద్దనూరు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఎం.వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ సెక్రటరీ సంజీవరాయుడు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో ఏదో ఒక రకంగా సమయాన్ని కేటాయించి సమాజంలో ఉన్న అనాథ వృద్ధులకు, అనాథ చిన్నారులకు మానవతా విలువలతో అక్కున చేర్చుకొని ప్రేమతో, దయా గుణంతో వారికి సహాయం చేసే వారు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా రోటరీ క్లబ్ కూడా ఎల్లప్పుడు అనాథ చిన్నారులను, అనాథ వృద్ధులను, అభాగ్యులను గుర్తించి అటువంటి వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించి రోటరీ సంస్థ ద్వారా సేవకు ప్రతి రూపంగా సహాయం చేయడమే తమ వంతు లక్ష్యమన్నారు. మున్ముందు భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. సెక్రటరీ సంజీవరాయుడు మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు తీపి గుర్తుగా వివిధ రకాల వంటకాలు చేసి అనాథ చిన్నారులకు అన్నదానం చేయడం చాలాసంతోషంగా ఉందన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కె.మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ మానవతా విలువలతో ఆలోచన చేస్తే అభాగ్యులు అనాథలు కాకుండా కాపాడే వారం అవుతామన్నారు. రోటరీ సంస్థ ద్వారా అన్నదాన కార్యక్రమం ఎనిర్వహించచడం చాలా మంచిదన్నారు. మున్ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఉపాధ్యక్షుడు బేపారి మహమ్మద్ రఫీ, పాస్ట్ సెక్రటరీలు ఎపార్థసారధి, బి.శ్రీనివాసులు, సభ్యులు తిరుపతయ్య, శ్రీనివాసులు, జ్యోతి మనో వికాస కేంద్రం నిర్వాహకుడు సుధాకర్, చిన్నారులు పాల్గొన్నారు.




## వెల్లాల స్వామిని దర్శించుకున్న సీఐ

రాజుపాలెం, సెప్టెంబర్13, ప్రభాతవార్త:



మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలోని శ్రీ సంజీవరాయ స్వామిని ప్రొద్దుటూరు రూరల్ సీఐ నాగభూషణం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు దేవాదాయ శాఖ అధికారులు ప్రత్యేక ఆహ్వానం పలికారు. పుణ్యక్షేత్రంలోని మూలవిరాట్ శ్రీ చెన్నకేశవ స్వామిని కూడా ఆయన దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం కుందూ నది వరద ఉధృతినీ పరిశీలించారు. వరద నీరు ప్రమాద స్థాయిలో ప్రవహిస్తుండడంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కత్తి వెంకటరమణ, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ జి.ఎల్ నారాయణరెడ్డి, ఈవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.